# సూర్య

నేటి దినపత్రిక

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

18 ఆదివారం ఆగస్టు 2024 పేజీలు 08


# సంజీవరాయ నమోస్తుతే

## గ్రామోత్సవంలోచెన్నకేశవుడు - వెల్లాల క్షేత్రంలో భక్తుల సందడి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: శ్రావణమాసం రెండో శనివారం వెల్లాల పుణ్యక్షేత్రంలో సతి సమేతంగా చెన్నకేశవ స్వామి గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చాడు. ఇక్కడ వెలసిన సంజీవరాయస్వామి సేవలో భక్తులు తరించారు. ఉదయం నుండే స్వామివారికి నిర్వహించిన అభిషేకాలు ప్రత్యేక పూజల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి, సంజీవరాయ స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో కూర్చుండబెట్టి గ్రామోత్సవం నిర్వహించారు మేళ తాళాల మధ్య పల్లకిలో స్వామివార్లను ఆలయ పురవీధుల్లో భక్తులు మోసుకుంటూ ఊరేగించారు ఇక్కడ వెలిసిన సంజీవరాయ స్వామిని నమ్మినవారికి కొంగు బంగారంగా నిలుస్తాడని భక్తుల విశ్వాసం దేవస్థానం ఆవరణంలోని పురాతన భీమిలింగేశ్వర స్వామి ఆలయంలో వెలిసిన పార్వతీదేవి

# నీకా... నాకా... అయితే ఓకే...!!




## నామినేటెడ్ పదవుల కోసం నేతల యత్నాలు - మంత్రి దృష్టిలో పడేందుకు విజయవాడకు నేతలు

## ఎమ్మెల్యే సీటు త్యాగం చేసిన నేతలకు పదవులు - రేసులో కొంత మంది నేతలు

రాయచోటి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పదవులు భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తులు మొదలు పెట్టి దాదాపుగా ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజేపి, జనసేన నేతలతో కలసి చర్చించి తెలుగు దేశం పార్టీకి 60 శాతం పదవులు, జనసేన పార్టీకి 30 శాతం పదవులు, బిజేపి పార్టీకి 10 శాతం పదవులు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా రాయచోటిలో నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నదని చెప్పవచ్చును. వీరిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆశీస్సులు ఎవ్వరికి ఉన్నయో... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చే నామినేటెడ్ పదవులు ఎవ్వరిని వరిస్తాయో వేచి చూద్దాం... అన్నమయ్య జిల్లా రాయచోటిలో నావినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారిలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు (చినరాయుడు), మాజీ ఎమ్మెల్యే ద్వారకనాధరెడ్డి, రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్ ఉన్నట్లు సమాచారం. వీరిలో దాదాపుగా సుగవాసి ప్రసాద్ బాబుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం.

# వైద్య విద్యార్థిని హత్య సంఘటనపై దోషులను కఠినంగా శిక్షించాలి



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతా లోని ఆర్ జీ కె ఆర్ కళాశాల వైద్య విద్యార్థిని హత్యా సంఘటనపై దోషులను కఠినంగా సిద్ధించాలని కడప వైద్య ఆరోగ్యశాఖ డిమాండ్ చేసింది. ఆ మేరకు కడప నగరంలో శనివారం కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణములో కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు గారి ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల డాక్టర్స్ మరియు వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసు సిబ్బంది క్యాండిల్ ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు.



# గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి మృతి



## ఎవరైనా హత్య చేసి నిప్పు పెట్టారా..?

## పోలీసులు సమగ్రం దర్యాప్తు చేయాలి

## సంఘటన స్థలాన్ని సందర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని తోగటవీధిలో శనివారం ఉదయం గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపేటలోని తొగటవీధిలో నివాసం ఉంటున్న ఎర్రగుడి రమాదేవి(35) అనే వివాహిత పిల్లలు ప్రభు మనోహర్ (7), మన్విత(5)లతో కలసి శనివారం నాడు వంట గ్యాస్ సిలిండర్ కు నిప్పు అంటించి ఆత్మహత్య చేసుకుంది. ఈ ప్రమాదంలో రమాదేవితో పాటు ఇద్దరు పిల్లలు అగ్నికి ఆహుతి అయ్యారు. నివాసంలో నుండి దట్టమైన పొగలు బయటికి రావడంతో చుట్టుపక్కల ఉన్నవారు అక్కడ చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ విషయం స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అర్బన్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ నరసింహారెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి జరిగిన సంఘటనపై చుట్టుపక్కల ఉన్న స్థానికులను అడిగి తెలుసుకున్నారు. లక్కిరెడ్డిపల్లి మండలం బ్రాహ్మణ ఎర్రగుడి హరిజనవాడకు చెందిన ఎర్రగుడి రాజాకు గాలివీడు మండలం దక్షిణ హరిజనవాడకు చెందిన రమాదేవితో 9 ఏళ్ల క్రితం వివాహం అయింది. వివాహం అయిన కొద్ది నెలల తర్వాత రాజా తన భార్య రమాదేవితో కలిసి రాయచోటికి వచ్చి స్థిరపడ్డారు. ఇద్దరూ టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తూ వచ్చారు. వీరు ఓ మగ బిడ్డకు, ఆడబిడ్డకు జన్మనిచ్చారు. నాలుగేళ్ల క్రితం రాజా తన భార్య రమాదేవితో కలిసి బతుకు తెరువు కోసం కువైట్ కి వెళ్లారు. అక్కడ ఏడాదిన్నర పాటు ఉండి తర్వాత రమాదేవి కువైట్ నుండి రాయచోటికి వచ్చేసింది. కొద్ది నెలల తర్వాత భర్త రాజా కూడా రాయచోటికి వచ్చారు.

# బాధితులకు న్యాయం జరిగేలా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

## కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి - ఎస్.పి



కడప క్రైమ్ మేజర్ న్యూస్: సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపర్చి బాధితులకు న్యాయం జరిగేలా, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఎస్.పి వి.హర్ష వర్ధన్ రాజు కోర్ట్ మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సి.సి నెంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని 6లో

# నీకా ..! నాకా..! అయితే ఓకే...!

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారి ప్రసాద్ బాబు రాజకీయ ప్రస్థానానికి కొస్తే యంగ్ డైనమిక్ లీడర్ సుగవాసి పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్ బాబు. గత 40 సంవత్సరాలుగా సుగవాసి కుటుంబం తెలుగు దేశం పార్టీలో ఉండి పార్టీకి సేవ చేస్తూ వస్తున్నారు. మొదటి నుంచి ప్రసాద్ బాబు తండ్రితో పాటు రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ పట్టణంలో తనకంటూ ఓ క్యాడర్ ను తయారు చేసి టిడిపి అభివృద్ధికి కృషి చేస్తూ వస్తున్నారు. 2014 జరిగిన ఎన్నికల్లో టీడీపీ టిక్కెట్ ఆశించిన దక్కలేదు. అయినప్పటికీ టిడిపి అభ్యర్థి గెలుపునకు శాయ శక్తుల కృషి చేశారు. అనంతరం 2019 ఎన్నికల్లో కూడా ప్రసాద్ బాబుకు టిక్కెట్ రాలేదు. టిడిపి అధికారంలోకి వస్తే సముచ్చిత స్థానం కల్పిస్తామని అప్పట్లో చంద్రబాబు చెప్పినట్లు సమాచారం. కానీ ప్రభుత్వం అధికారంలోకి రాలేదు. మళ్లీ 2024 ఎన్నికల్లో అయిన టిక్కెట్ ఇవ్వాలని పలు మార్లు చంద్రబాబు నాయుడును ప్రదేయ పడిన ఫలితం లేకుండా పోయింది. తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని బాబు ఆదేశించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఖచ్చితంగా సముచ్చిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడంతో రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేశారు. సుదీర్ఘకాలంగా టిడిపి పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న సుగవాసి ప్రసాద్ బాబుకు సముచ్చిత స్థానం కల్పిస్తారని రాయచోటి ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇకపోతే రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అశీస్సులు ఏ విధంగా ఉన్నాయో వేచి చూద్దాం. ఇకపోతే ద్వారక నాథరెడ్డి 1994లో రాజకీయ రంగ ప్రవేశం చేసి లక్కిరెడ్డిపల్లె ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన హయాంలో లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా లక్కిరెడ్డిపల్లెకు డిగ్రీ కళాశాలను మంజూరు చేయించిన ఘనత ఆయనకు దక్కుతుంది. వెలిగల్లు రిజర్వాయర్ కు అప్పట్లో చంద్రబాబు నాయుడు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు. అనంతరం 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేసి ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గెలుపునకు కృషి చేశారు. అనంతరం ఆర్టీసి జోన ల్ చైర్మన్గా కూడా పనిచేశారు. అనంతరం 2012లో వైసిపి పార్టీలో చేసి కీలకంగా పనిచేశారు. అనంతరం 2023లో టిడిపిలో చేరి మొన్న జరిగిన ఎన్నికల్లో రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేశారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి ద్వారకనాథరెడ్డికి నామినేటెడ్ పదవులు రావడానికి కృషి చేస్తారో లేదో వేచి చూద్దాం. ఇకపోతే మైనార్టీ నేత, పలుకుబడి ఉన్న నేత బోనమల ఖాదర్ వలి 2004లో రాజకీయ రంగ ప్రవేశం చేసి అందరి మన్ననలు పొందారు. కడప జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. అదే విధంగా 2009లో వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. అనంతరం 2017 నుంచి టిడిపి పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. రాయచోటి పట్టణంలో టిడిపి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ముందుకు వెళ్లుతున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేశారు. తనక అప్పజెప్పిన అన్ని వార్డులలో కలియ తిరుగుతూ రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు విశేషంగా కృషి చేశారు. రాముని దగ్గర బంటులాగా ఉంటూ అన్న చెప్పినదే వేదంగా భావించి పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్నారు. 2021లో మున్సిపల్ మూడు కౌన్సిల్ వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైసిపి నాయకులు పోలీసులతో కుమ్మక్కై చాలా ఇబ్బందులకు గురి చేశారు. అయినప్పటికీ ఎవ్వరికి భయ పడకుండా ఎన్ని ప్రలోబాలకు గురి చేసిన లొంగకుండా ఎన్నికలు నిర్వహించారు. చివరకు మూడు వార్డులను కోల్పోవాల్సి వచ్చింది. అప్పట్లోనే ఈ వ్యవహారం చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లినది. మన ప్రభుత్వం వస్తే సమ చ్చిత స్థానం కల్పిస్తానని అప్పట్లో చెప్పినట్లు సమాచారం. అపదలో ఉన్న వారికి నేనున్నా అంటూ సహాయం చేసే గుణం గల వ్యక్తి బోనమల ఖాదర్ వలి. ఈనాయకునిపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆశీస్సులు ఎంత వరకు ఉన్నాయో వేచి చూద్దాం. అదే విధంగా సిఎం చంద్రబాబు నాయుడు ఏ విధంగా సముచ్చిత స్థానం కల్పిస్తారో వేచి చూద్దాం. మొత్తం మీద నామినేటెడ్ పదవులు ఏ నేతకు వరిస్తాయో... మంత్రి ఆశీస్సులు ఏ నేతపై పుష్కలంగా ఉన్నాయో... సిఎం చంద్రబాబు ఎవ్వరికి సముచ్చిత స్థానం కల్పిస్తారో వేచి చూద్దాం.

## సంజీవరాయ నమోస్తుతే

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారికి చీర సారెను అందించారు. పొద్దుటూరుహౌసింగ్ బోర్డ్ లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఉపాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో చీర సరెను తీసుకువచ్చారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అమ్మవారికి తీసుకువచ్చిన పిండి వంటలను భక్తులకు పంచిపెట్టారు.అక్కడే టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే భజన సంకీర్తనలను ఆలపించారు. అమ్మవారికి చీర సారె ను తీసుకొచ్చిన మహిళల బృందానికి వెల్లాల రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ కార్యదర్శి జి. లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. అలాగే శ్రీ సంజీవరాయ,ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న దాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## అనాథవృద్ధులకు అన్నదానం

డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: పాత గండి రోడ్డులోని మదర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాథవృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది అనాథలు, నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. వీరిని ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్త రవికుమార్ తన కవల పిల్లలు కేతన్, కేతనల పుట్టిన రోజు సందర్భంగా అనాథవృద్ధులకు అన్నదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రామకృష్ణ, బి.సుబ్బరాయుడు, వినయ్, ఏ.సుబ్బారాయుడు, బాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యం

మానవత చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి



వేంపల్లె మేజర్న్యూస్: వివిధ సామాజిక, ఆధ్యాత్మికమైన ఉత్తమ సేవలు అందించడమే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు నడక దారిన వెళ్లే భక్తుల కోసం ఉచిత త్రాగునీరు శిబిరాన్ని మానవత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలు తీవ్రంగా ఉండడంతో భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఉచిత త్రాగునీరు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే మానవత ఉపాధ్యక్షుడు డాక్టర్ యోగిస్వర్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారన్నారు. గత కొన్ని ఏళ్లుగా మానవత ద్వారా వివిధ సేవ కార్యక్రమాలు చేపట్టామని, మున్ముందు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామ న్నారు. దాతలు ముందుకొచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, రీజనల్ చైర్మన్ బాలాజీ, డైరెక్టర్ రంగా రెడ్డి, ప్రతినిధులు ఏ.మధు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన సీఐ మోహన్



ఖాజీపేట, మేజర్న్యూస్: ఖాజీపేట పోలీస్ స్టేషన్లో శనివారం ఆర్. మోహన్ సిఐ గా బాధ్యతలు చేపట్టారు. కలికిరి లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఖాజీపేటకు వచ్చారు. మైదుకూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వర్తించారు. ఖాజీపేట పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి

(మొదటి పేజీ తరువాయి)



భార్యాభర్తలు ఇద్దరూ తమ పిల్లలతో కొద్ది రోజుల పాటు సంతోషంగా జీవనం గడిపారు. కొద్దిరోజుల తర్వాత భార్య రమాదేవిపై భర్త రాజాకు అనుమానం వచ్చింది. అప్పుడప్పుడు భార్య రమాదేవిని వేధింపులుకు గురి చేసేవాడని తెలిసింది. మూడేళ్ల క్రితం రాజా తన భార్య పిల్లలను రాయచోటిలోనే వదిలేసి మళ్లీ కువైటికి వెళ్ళిపోయారు. కువైట్ కు పోతు పోతూ ఇంటిలో సీసీ కెమెరాలను అమర్చినాడు. అప్పుడప్పుడు రమాదేవికి భర్త రాజా ఫోన్ చేసి వేధించేవాడని తెలిసింది. భర్త నుండి రోజురోజుకు వేధింపులు అధికమవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రమాదేవి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తాను పిల్లలు ఆత్మహత్య చేసుకొని చచ్చిపోతున్నట్లు చెప్పినట్లు తెలిసింది. రమాదేవి చెప్పినట్లే తెల్లవారేసరికి పడక గదిలోనే రమాదేవి తోపాటు తన ఇద్దరు పిల్లలు అగ్నికి ఆహుతై వికత జీవులుగా పడి ఉన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ అగ్ని ప్రమాదం గ్యాస్ సిలిండర్ పేలడంతో జరిగిందా, మరి ఏదైనా కారణాలు ఉన్నాయా అనే అనుమానాలు అందర్నీ వెంటాడుతున్నాయి. గ్యాస్ సిలిండర్ పేలితే సిలిండర్ ముక్కలు ముక్కలు అయ్యే పరిస్థితి ఉంది. కానీ గ్యాస్ సిలిండర్ చెక్కుచెదరకపోవడం, మృతదేహాలు పక్కన రెండు లీటర్ల కూల్ డ్రింక్ బాటిల్ ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరైనా హత్య చేసి నిప్పు పెట్టారా? లేదా రమాదేవినే పెట్రోల్, డీజిల్ వంటి వాటితో ఒంటిపై పోసుకొని నిప్పు అంటించుకున్నారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా పోలీసులు సమ్మగ దర్యాప్తు చేపడితే నిజ నిజాలు బయటపడే అవకాశాలు ఉన్నాయంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ సంఘటనపై అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రె డ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాట్లాడుతూ ఇంత ఘోర ప్రమాదం ఎలా జరిగింది? ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## డాక్టర్ పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

డాక్టర్ మృతిపై వైద్యులు, వైద్య సంఘాల నిరసన




జమ్మలమడుగు మేజర్న్యూస్ : ఆగష్టు 9వ తేదీ కోల్కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్లోని సెమినార్ హాల్లో జూనియర్ డాక్టర్ పైన జరిగిన అత్యాచారం దేశాన్ని కదిలించింది. జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, సిఎస్ఐ క్యాంబేల్ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది.సిఎస్ఐ క్యాంబెల్ నర్సింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కలిసి జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మహాత్మా గాంధీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్రాణం పోసే వైద్యులకే అత్యాచారం చేసి ప్రాణాలు తీస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మృతురాలి తల్లి దండ్రులకు న్యాయంచేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ఈ అత్యాచారం చేసింది ఒకరా, లేక ఒకరికంటే ఎక్కువనా అన్న ప్రశ్నలు వెల్లు వెత్తడంతో అసలు విషయం బయట పడిందనీ, మృతురాలి పోస్టుమార్టం రిపోర్టులో పలు ఆసక్తికర వివరాలు తెలిశాయన్నారు. ట్రైనీ డాక్టర్ పై ఒకరే అత్యాచారం చేయ లేదని ఇది గ్యాంగ్ రేప్ తెలిపారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు వైద్య సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాష, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ సుధాకర్ రెడ్డి సీఎస్ఐ క్యాంబల్ హాస్పిటల్ మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ ఆగస్టిన్ రాజు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# అమూల్ డైరీని మూత వేయకూడదని ధర్నా

మదనపల్లి రూరల్ మేజర్ న్యూస్ స్థానిక బెంగళూరు రోడ్డు నందు అమూ ల్ డైరీ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర అధ్య క్షులు ఈశ్వరయ్య, రామకృష్ణ, సిపిఐ పట్టణ అధ్యక్షులు మురళి మాట్లాడుతూ రైతులకు గతంలో అమూల్ డైరీ ని పరిచయం చేసి ఉన్నఫలంగా అమౌంట్ డరీ మూత వేస్తే... రైతుల పరిస్థితి ఏమని ప్రశ్నించారు. మదనపల్లి అనం తపురం, అమూల్ డైరీ మాత్రమే మూత వేయడానికి గల కారణాలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమూల్ డైరీ వల్ల రైతుల చాలా లాభాలు అనుభవిం చారని. ఇప్పుడు ప్రభుత్వం మారిన వెంటనే అమూల్ డైరీ మూత వేయడం సిగ్గు అని అన్నారు. ఇప్పటికైనా అముల్ నిర్వాహకులు ముందుకు వచ్చి మూత వేయడానికి కార ణాలు తెలపాలని. దీనిపై ప్రభుత్వం కూడా స్పం దించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణ, విశ్వనాథ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



కేవిపల్లి మేజర్ న్యూస్ కంభంవారి మండలం గర్నిమిట్ట పి.హెచ్.సి. పరిధిలోని వగళ్ల గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థు నులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి ముజీబ్ ,ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం లు డాక్టర్ రేష్మ పర్యవేక్షణ లో దోమల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు జ్వరాల పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయబుల్ డిసీస్ గా గుర్తించినది. తీవ్ర జ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరంపై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పు లు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు. నివారణా చర్యలు: 1.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవ డం. 2.చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. 3. పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి. 4. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి. 5.నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి. 6. దోమతెరలు వాడాలి. 7. కిటికీలకు మెష్ కొట్టించాలి. 8. రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసు కోవాలి. 9. రోజు ఇంటిలో సాయంత్రం లైట్స్ వేసినప్పుడు తలుపులు, కిటికీలు మూసివేయాలి. 10. కాలువలలో చెత్తవేయరాదు. గర్భవతులు, బాలింతలు, పది సంవత్సరాలు లోపు పిల్లలు, అరవై సంవత్సరాలు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువ కనుక ఈ వర్గానికి చెందిన వారు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే దోమలపై దండయాత్ర విజయవంతం అవుతుందన్నారు. గాలి ద్వారా వ్యాప్తి చెందు క్షయ వ్యాధి లక్షణాలు, దేనివలన క్షయ వ్యాధి వస్తుంది, ఎలా ఒకరి నుండి మరొకరికి వ్యాపించడం జరుగుతుంది, వ్యాధి నిర్ధారణ ఎలా, ఎక్కడ చేస్తారు, వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స ఎప్పుడు, ఎక్కడ, ఎలా ఇస్తారు, వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే విషయాల గురించి వివరిం చారు. నీరు ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, డిసెంట్రీ వ్యాధుల పై అవగాహన కల్పించారు. అనంతరం చేతుల శుభ్రత లోని 6 దశలు చేసి చూపించి విద్యార్థుల చేత చేయించారు. ఈకార్యక్రమంలో కె.జి.బి.వి. ప్రత్యేక అధికారి శ్రావణి, స్టాఫ్ నర్స్ సులోచన, ఉపాధ్యాయు నులు, ఏ.ఎన్.ఎమ్.అలేఖ్య, ఆశా కార్యకర్త ధనలక్ష్మి పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన డాక్టర్లు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ పట్టణంలో ప్రజా వైద్య శాల వైద్యులు విధులను బహిష్క రించారు. ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లో వైద్యులు విధులు నిర్వ హిస్తున్న మహిళా డాక్టర్‌పై అత్యంత కిరాతకంగా హత్య చేయడం దారుణమనీ, ఇందుకు నిరసనగా విధులు బహిష్కరించినట్లు డాక్టర్ల బృందం తెలిపారు. ముఖ్యంగా వైద్యం చేస్తున్న వైద్యురాలిపై కిరాతకంగా హత్య చేసి మానవ మృగంలా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్య అని అందు కు పూర్తిస్థాయిలో విధులను బహిష్కరించినట్లు వైద్యబృందం పేర్కొన్నారు.

# ప్రతిభావంతులకు కోసూరు నళిని నగదు పురస్కారాలు



మదనపల్లి రూరల్ చదువులో రాణిస్తేనే విద్యార్థులకు గుర్తింపు లభిస్తుందని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సుబ్బా రెడ్డి అన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది తొమ్మిదవ తరగతి పరీక్షలలో రాణించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అంద జేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల పూర్వ విద్యార్థిని, తమ కుటుంబ సభ్యురాలైన కోసూరు నళిని స్మారక అవార్డులను చదువులో రాణించిన ప్రతిభావంతులకు అందజేయడం జరిగిం దన్నారు. గత ఏడాది మంచి మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులు జకియా, రోహిత్ కుమార్, షబాన, దీక్షిత్ సాయి లకు ఒక్కొక్కరికి రూ. 5000లు నగదు, జ్ఞాపికలు, సర్టిఫికెట్స్, రాత సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, పోర్డ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ లలితమ్మ, పోలీస్ అధికారి రామమూర్తి,రాష్ట్ర ఉర్దూ టీచర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహ మ్మద్ ఖాన్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఆర్వీ రమణ, విజయమ్మ, రసూల్ బావాజి, దేవకమ్మ, మదన్‌మోహన్‌రెడ్డి, సుధాకర్, భారతి, వహీదా రెహమాన్, పుణ్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు నష్ట పరిహారం ఇప్పించండి





ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఒంటిమిట్ట మండలం నరవకాటి పల్లి పంచాయతీ రైల్వే స్టేషన్ కాల నీ ప్రజలు మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షుడు గఫూర్ రహిమాన్ నేతృత్వంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ రామ చంద్రయ్యను కలవడం జరిగింది. ముందుగా ఆయనకు ఆ గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. అనంతరం వారు ఆయనతో మాట్లా డుతూ గ్రామంలో భూమిలేని నిరు పేద మాదిగ కుటుంబాలు జీవిస్తున్నారని జీవిత గమనంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొం టున్నారని జోగులపల్లి అటవీ ప్రాంతంలో భూములు ఇప్పించి ఆదుకోవాలని అన్నారు. ఆ విధంగా ప్రభు త్వంతో సంప్రదింపులు జరపాల న్నారు. హైవే రోడ్డు భూ సేకరణ సర్వేలో ఇల్లు పోగొట్టుకున్నారని నిర్వాసితులుగా మారారని నష్టపరిహారం ఇప్పించి స్థలాలను ఇప్పించా లన్నారు. గ్రామంలోని స్మశాన స్థలము కబ్జాకు గురికా కుండా కొలతలు వేయించి ప్రహరీ మంజూరుకు కృషి చేయాలని విన్నవిం చారు. కార్యక్రమంలో వెంకటయ్య, సుబ్బయ్య, గోవిందు ఉన్నారు.

# పాఠశాలల సముదాయ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండ లంలో చిట్వేల్, నాగవరం హైస్కూల్ లలో హెడమాస్టర్‌లు పురుషోత్తం రెడ్డి, సుజాత, మనోహర్‌బాబు ఆధ్వర్యం లో జరిగే పాఠశాలల సముదాయ శిక్షణను ప్రాధమిక, ఉన్నత పాఠశా లల ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని శిక్షణ లో నేర్చు కొన్న విషయాలను పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యా శాఖాధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్యలు తెలియ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల సముదాయ శిక్షణలు అనేవి పాఠశాల అన్ని రకాలుగా అభివృద్ధి చెందుటకు ఉపయోగపడుతాయి. ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా అమ లు చేస్తున్న వివిధ రకాల అసెస్మెంట్స్, ఫార్మాటివ్ ఎగ్జామ్స్, టోఫెల్, దీక్ష వంటి వాటిని పూర్తి స్థాయిలో కంప్లీట్ చేయవలెను అని తెలిపారు. వెంకటే శ్వర్లు మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు పాఠశాలల అభివృద్ధికి చక్కని సోపానాలు అని, శిక్షణలో నేర్చుకున్న మెలుకవలు, విషయ పరిజ్ఞానంను విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి ఉపయోగపడేలా ఉపాధ్యాయులు వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రాజేష్, విజయలక్ష్మి, మండలం లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పీజీ వైద్య విద్యార్థిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## – సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వైద్యుల నిరసన



మదనపల్లె,మేజర్ న్యూస్ : పశ్చిమ బెంగాల్ రాజధాని కల కత్తాలో వైద్య విద్యార్థిని అత్యంత పాసవికంగా అత్యాచారం,హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మదనపల్లి పట్టణం లోని వైద్యులు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు.అనంతరం సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు వైద్యు లు మాట్లాడుతూ ప్రజలకు పునర్జన్మనిచ్చే వైద్యులపై ఇటువంటి చర్యలకు పాల్పడడం బాధాకరమన్నారు.రాత్రి విధుల్లో ఉన్నపీజీ వైద్య విద్యార్థి నిపై ఆగంతకులు సభ్యసమాజం తలదించుకులా అత్యాచారం చేసిన అనంతరం హత్య గావించడం సమాజానికి మాయని మచ్చఅన్నారు. ఇటు వంటి ఘటన లతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవు తున్నారని,విధులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు.ఈ కేసును కేంద్ర ప్రభుత్వం సిబిఐకి అప్పజెప్పడం మంచి పరిణామమేనని, నిందితులను ఉరితీస్తేనే మృతి చెందిన వైద్య విద్యార్థినికి న్యాయం జరుగు తుందని స్పష్టం చేశారు.ఇటువంటి కేసులకు శిక్షలను మరింత కఠిన తరం చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే మానవ మృగాలను ఉరితీయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ అక్కడికి చేరుకుని వినతి పత్రం స్వీకరించారు. మదనపల్లి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసు పత్రులు వద్ద పోలీసు భద్రతను పెంచి వైద్యులు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పి స్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు, సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# యోగా,ధ్యానంపై మిట్స్ కళాశాలలో అవగాహన సదస్సు

## ముఖ్యఅతిథిగా హాజరైన బ్రహ్మకుమార్ శాంతా కృష్ణ



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు ధ్యానం యోగలపై శనివారం అవగాహన సద స్సును నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా బ్రహ్మకుమార్ శాం తా కృష్ణ, మోటివేటర్, బ్రహ్మ కుమా రీస్ అంతర్జాతీయ ప్రధాన కార్యాలయం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిగా ఉండాలి, మనకు ఏది మంచి ఏది చెడు అను నిర్ధా రించుకునే శక్తి ఉండాలి.మనస్సును ఏకాగ్రతపై తీసుకురావడానికి మెడిటేషన్ అవసరమని, తద్వారా మన శరీరం మనస్సు యవ్వనంగా ఉంటా యన్నారు. ఒత్తిడిని జయించే శక్తి మనకు వస్తుందని, కావున ప్రతి ఒక్కరు రోజు 20 నిమిషాలపాటు మెడిటేషన్ చేయాలన్నారు. ధ్యానం మనస్సుకు విశ్రాంతత నిస్తుందని,ధ్యానం ప్రభావం శరీరంపై స్పష్టంగా కనిపిస్తుం దన్నా రు. ధ్యానం మెదడుపై అనేక విధాలుగా ప్రభావాన్ని చూపుతుందని, ఇది ఒక వ్యక్తిని రిలాక్స్‌గా అయ్యేలా చేస్తుందన్నారు. రెగ్యులర్ మెడిటేషన్ వల్ల పెరిగిన రక్త పోటు నార్మల్‌గా మారుతుందని పరిశోధనలో వెల్లడైందని, హైబీపీతో బాధ పడే వారు ధ్యానం చేయడం ద్వారా ఉపశమనం పొంద వచ్చునన్నారు. దీంతో పాటు కోపం తగ్గుతుంది. భావోద్వేగాలు, భయం, కోపాన్ని నియం త్రిం చే ఒక భాగం మెదడులో ఉందని, ఒక వ్యక్తి ధ్యానం చేసినప్పుడు ఈ భాగం చురుగ్గా పనిచేస్తుందని,ఫలితంగా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయన్నారు. క్రమం తప్ప కుండా చేయడం వల్ల ఒత్తిడిని దూరమై ప్రశాతత లభిస్తుం దన్నారు. కార్యకమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిపై దాడులు నశించాలి



సిద్దవటం మేజర్ న్యూస్ పశ్చిమ బెంగాల్ లో ఆర్.జి. కెఏఆర్ మెడికల్ కాలేజ్ లో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ డాక్టర్ మృతి పట్ల నిరసనగా తాత్కాలికంగా వైద్యసేవల్ని నిలిపి వేయాలని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసి సైన్స్ కాలేజీ విద్యార్థులు లెక్చరర్లు కళాశాల నందు నిరసన వ్యక్తం చేశారు కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ నీలిమ డాక్టర్ శ్రీకాంత్, బి జగదీష్ బాబు, ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు

## కడపలో వైఓ నందన్ మధ్యాహ్నం విజిట్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప నగరంలో శనివారం కమిషనర్ వై ఓ నందన్ మధ్యాహ్నం విజిట్ చేశారు.కడప నగర ప్రజలకు దోమల నివారణ చేయుటకు డ్రోన్ ద్వారా స్ప్రేయింగ్ చేయు పద్ధతులను తీసుకొచ్చారు. అందులో భాగంగా నాగరాజుపేట నారాయణ కాలేజ్ బ్రిడ్జ్ వద్ద బుగ్గ వంక ప్రారంభం అంతయు కూడా దోమల నివారణ స్ప్రేయింగ్ లను ద్వారా స్ప్రేయింగ్ చేయించారు. ఈ విధంగా స్ప్రేయింగ్ చేయడం వలన దోమల నివారణ జరుగుతుందని ప్రజలకు పలు వ్యాధులనుండి రక్షణ కలిగే విధంగా చర్యలు తీసుకోబడతాయని కమిషనర్ గారు తెలిపారు. కడప నగర ప్రజల ఆరోగ్య విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోబడతాయని కమిషనర్ గారు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ వై ఓ నందన్. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు , నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## పది ఎర్రచందనం దుంగలు స్వాధీనం



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : కడప అటవీ డివిజన్ పరిధిలోని లంకమల్ల రిజర్వ్ అడవి ఖాజీపేట సెక్షన్, బయనపల్లి బీట్, కొండపేట తెలుగుగంగ కెనాల్ ప్రదేశం వద్ద ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్ల నుండి 10 ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తున్న ఏపీ 02 ఎబి 2233 నంబర్ గల చవర్లేట్ కారు ,పైలట్ చేస్తున్న రెండు మోటార్ బైక్ లనుస్వాధీనం చేసుకుని , నాగపట్నంకు చెందిన పత్తూర్ నాగభూషణం , కె.సుంకేసులకు చెందిన గౌకన్న శ్రీనివాసుల రెడ్డి , వేంపల్లి కాపు వీధి కి చెందిన దుంపల ప్రవీణ్ కుమార్ రెడ్డి, కుప్పాలపల్లి కి చెందిన కుడుమల శ్రీనివాసరెడ్డి అనే నలుగురు స్మగ్లర్లను లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుఫ్లయింగ్ స్క్వాడ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ గురు ప్రభాకర్ తెలిపారు. పారిపోయిన అందికి నిఖిల్ కుమార్ అనే స్మగ్లర్ ఆచూకీ కోసం స్క్వాడ్ పార్టీలు గాలింపు చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అటవీ క్షేత్ర అధికారి నయాం ఆలీ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ టి నాగరాజు , ఎస్ .కాజా రహమతుల్లా, ఎన్.రవిచంద్ర, బీట్ ఆఫీసర్స్ శోభారాణి , వెంకటేశు, బాలచెన్నయ్య, లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దోషులను శిక్షించాలని ర్యాలీ



ముద్దనూరు మేజర్ న్యూస్ : కోల్ కత్త లోని ఆర్. జి. కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యురాలు హత్యకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని నిరసన తెలియజేస్తూ, ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీకాంత్, వైద్య సిబ్బంది ర్యాలీని చేపట్టారు. ముద్దనూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీని చేపట్టారు. హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే డాక్టర్లు సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరారు.

### హృదయాన్ని కలచి వేస్తున్న అమానవీయ ఘటన

## కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం పై నిరసన -సీఐటీయూ



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: కోల్‌కతాలోని వైద్యురాలి హత్యాచార ఘటనలో దిగ్భ్రాంతిగొలిపే విషయాలు వెలుగులోకి వస్తున్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి జి. ఏసుదాసు,సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాచారానికి తెగబడిన దుర్మార్గుడు.. కళ్లు, గోళ్లు, మెడతో పాటు జననాంగాలపై గాయాలు చేసి అతి కిరాతకంగా ఆమె ప్రాణాలు తీశాడు. ఉక్కిరిబిక్కిరి చేసి, గొంతు నులిమి చంపేయడంతో థైరాయిడ్ మృదులాస్థి విరిగిపోయినట్లు గుర్తించారు. ఆగస్టు 8న నైట్ డ్యూటీలో ఉన్న బాధితురాలు.. తన సహచరులతో కలిసి ఒలింపిక్స్ చూసింది. నీరజ్ చోప్రా మ్యాచ్ ముగిసిన తర్వాత తోటి వైద్యులతో కలిసి డిన్నర్ పూర్తిచేసి.. సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకుంటానని చెప్పి వెళ్లింది. కానీ, అదే ఆమె పాలిట యమపాశమైంది.తెల్లవారుజామున 3 నుంచి 5 గంటల మధ్య కామాంధుడు అత్యాచారానికి పాల్పడి.. ఆమెను హత్య చేసినట్టు పోస్ట్‌మార్టమ్ నివేదిక తెలిపింది. ఆమె కేకలు వేయకుండా నోరు మూసేసి.. తలను గోడ లేదా నేలకు బలంగా కొట్టినట్టు గుర్తించారు. సహాయం కోసం అరవకుండా బాధితురాలి నోరు, గొంతును నిరంతరం నొక్కి ఉంచారని, కళ్లు, నోరు, ప్రైవేట్ భాగాల నుంచి రక్తస్రావం జరిగిందని నివేదిక వెల్లడించింది.ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. సంజయ్ రాయ్ అనే పౌర వాలంటీర్‌ను అరెస్ట్ చేశారు. ఘటన జరిగిన ఆర్జీ రాయ్ ఆస్పత్రి వద్ద ఉండే పోలీస్ ఔట్‌పోస్ట్ వద్ద నిందితుడు విధులు నిర్వర్తిస్తున్నాడు. పోర్న్‌కు బానిసైన కామాంధుడు.. ఇక, నేరం చేసిన తర్వాత తన బ్యారక్‌కు వెళ్లిన సంజయ్ రాయ్ చాలా గంటలు నిద్రపోయినట్టు తేలింది. మేల్కొన్న తర్వాత నేరాన్ని కప్పిపుచ్చుకోడానికి బట్టలు ఉతికేసి.. షూపై రక్తపు మరకలు తుడిచేశాడు. ఘటనా స్థలిలో బ్లూటూత్ హెడ్‌సెట్ ఆధారంగా నిందితుడ్ని గుర్తించిన పోలీసులు.. అరెస్టు చేశారు. నిందితుడు సంజయ్ శరీరంపై ఉన్న రక్కిన గాయాలు.. బాధితురాలి గోళ్లు, రక్త నమూనాలతో సరిపోలాయి.. 'అని నివేదిక పేర్కొంది. కాగా, ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకరి కంటే ఎక్కువ మంది దీని వెనుక ఉండి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఘటన బాధ్యత పూర్తిగా అక్కడ సీఎం మమత బెనర్జీ వహించాలని డిమాండ్ చేస్తూ,మరోవైపు ఈ ఘటనపై సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే ఉన్నత స్థానం

### సీఐ పురుషోత్తం రాజు



చెన్నూరు మేజర్‌న్యూస్ : జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే అది క్రమశిక్షణతో కూడిన విద్యాతోనే ముడిపడి ఉంటుందని చెన్నూరు సీఐ పురుషోత్తం రాజు అన్నారు.జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి,దేశానికి సేవ చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని,ఆశయాలను నెరవేర్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.దేశ భవిష్యత్తు విద్యార్థుల పై, యువత పై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సూచించారు. అనంతరం పోక్సో యాక్ట్,పిల్లల భద్రత,బాల్య వివాహాలు,ఈవ్ టీజింగ్,డయల్ – 100,రహదారి భద్రత,గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్,సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా నిలుస్తుంది

### 5 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని పులివెందుల పట్టణానికి చెందిన పోచంరెడ్డి సూర్య నారాయణ రెడ్డికి శాసన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సీఎం సహాయక నిధి చెక్కును అందజేశారు .పట్టణానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి అనారోగ్యం తో బాధపడుతుండడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో నారాయణరెడ్డి కి మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగాశనివారంఅందజేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయ అనేది అండగా ఉంటుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందన్నారు.

## కోర్టు భవనాన్ని పరిశీలించిన న్యాయమూర్తి శ్రీదేవి



కమలాపురం, మేజర్‌న్యూస్ : పట్టణంలో తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో బ్రిటీషు కాలంలో నిర్మించి ఉన్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని శనివారం కడప జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి పరిశీలించారు. కోర్టు భవనం చాలా ఏళ్ల నాటిది కావడంతో దాన్ని తొలగించి అదే స్థానంలో మరికొంత విస్తారంగా అన్ని విధాలుగా అనుకూలంగా ఉండే విధంగా నూతనంగా కోర్టు భవనాన్ని నిర్మించాలనే ఉద్దేశంతో ఆమె న్యాయవాదులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. పాత భవనం తొలగించినప్పుడు కోర్టు విధులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఎదురుగా నూతనంగా నిర్మించి ఉన్న ట్రెజరీ కార్యాలయంలో సేవలు అందిస్తే బాగుంటుందని ఆమె దాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బీ ఇంజనీరు కళ్యాణి కమలాపురం బార్ కౌన్సిల్ అధ్యక్షుడు పుష్పరాజు, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## శాస్త్రోత్తంగా ప్రతిష్ట పూజలు ప్రారంభం



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రిపురం వేణుగోపాల స్వామి ఆలయంలో శాస్త్రుత్తంగా మొదటి రోజు వేద పండితులచే ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఉభయదారులచే ఆలయ నిర్వహణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ప్రతిస్థాపన పూజలు శని వారం సాయింత్రం ప్రారంభమయ్యాయి ఆది సోమవారం రెండు రోజుల పాటు ధ్వజ స్తంభ విగ్రహ యంత్ర ప్రతిష్ట జరగ నున్నదిఆదివారం ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం కోలాట ప్రదర్శనలు సోమవారం వేకువజామున విగ్రహ ప్రతిష్ట యంత్ర ప్రతిష్ట జరగ నున్నది మధ్యా హ్నం12 గంటలకు అన్న ప్రసాద కార్య క్రమం జరగ నున్నది. అని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ

## పార్టీలో విభేదాలు అవాస్తవ ప్రచారం

## టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పార్టీలో విభేదాలు అనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని,క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని,నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాతనే ఇతరులకు ప్రాధాన్యత ఉంటుందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ స్పష్టం చేశారు.శనివారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అన్న క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి పట్టణంలో దినసరి సంత,టమోటో మార్కెట్ యార్డ్ వద్ద ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే తనతోపాటు అందరిని ఆహ్వానించారని, వారి సొంత పనులను నిమిత్తం అందరూ ఆ సమయానికి చేరుకోలేక పోయారన్నారు. అనంతరం జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు మదనపల్లికి విచ్చేసి అన్న క్యాంటీన్లు సందర్శించారన్నారు. పార్టీ నియమం ప్రకారం నాయకులు,కార్యకర్తలు ఆయనను కలవడం జరిగిందన్నారు. అయితే ఈ అంశాన్ని పనిగట్టుకుని కొన్ని చానళ్లు, వార్తాపత్రికలు టిడిపిలో విభేదాలు మొదలయ్యాయని ప్రచారం చేయడం జరిగిందని, ఇది సమంజసం కాదన్నారు. నియోజకవర్గంలో ప్రజల చేత ఎన్నుకున్న ఎమ్మెల్యేకి సర్వాధికారాలు ఉంటాయని, ఆయన నిర్ణయాలకు తొలి ప్రాధాన్యత నివ్వాలన్నారు.టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఈ విషయంలో ఎటువంటి అపోహలు వద్దని సూచించారు. అదేవిధంగా టిడిపి మైనార్టీ నాయకులు అన్వర్ బాషా జిల్లా అధ్యక్షుడికి తన సమస్యను విన్నవించుకొని ఆదుకోవాలని కోరడం జరిగిందని,అయితే ఆయన మాటలను కొందరు వక్రీకరించి ఎమ్మెల్యేకి తప్పుడు సమాచారం అందించారన్నారు. ఇటువంటి విధానాలను పార్టీ నాయకులు,కార్యకర్తలు మానుకోవాలని హితవు పలికారు.అనంతరం మైనార్టీ నాయకులు అన్వర్ బాషా మాట్లాడుతూ తాను టిడిపికి వీర విధేయుడునన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా గెలుపు కోసం అలుపెరుగని కృషి చేశామన్నారు. అటువంటి వ్యక్తిని తాను ఎందుకు విమర్శిస్తానని, కొందరు తనపై బురద చల్లడానికి అభాండాలు వేస్తున్నారన్నారు. అటువంటి వారు ఎక్కువ కాలం మనుగడ కొనసాగించలేరన్నారు.ఈ కార్యక్రమంలో అరికెల జడ్పీహెచ్ఎస్ ఎస్ఎంసి అధ్యక్షులు భువనేశ్వర్ రెడ్డి,జరిపిటి రామ్మూర్తి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ దేవుడిచ్చిన వరం

## గాయపడ్డ అభిమానికి ఆర్థిక సహాయం అందజేత

## పంతగాని నరసింహా ప్రసాద్





రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ప్రజాసేవ దేవుడిచ్చిన వరమని తాను చేస్తున్న సేవకు నియోజకవర్గంలో ఎనలేని అభిమానాన్ని చూపిస్తున్నారని వారి సేవలో ఎప్పటికీ మరువలేనివని, రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. శనివారం రైల్వేకోడూరు పట్టణంలో తన జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం తన కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ముఖ్యంగా ప్రధాన రహదారి నుండి తన ఆఫీస్ వరకు భారీ మేళ తాళాలు తో, గజమాలలతో ఊరేగింపుగా పంతగానిని తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం రావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న పుణ్య కార్యమని ఐదు సంవత్సరాలు రాక్షస ప్రభుత్వంలో పడరాని కష్టాలు ప్రజలు పడ్డారని ప్రజల మొర దేవుడు ఆలకించి తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడును నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రజలు చేసుకున్నారని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వంతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లే రోజులు వచ్చాయని ముఖ్యంగా అన్నమో రామచంద్ర అన్న సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 200 పైగా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారని ప్రజల సుఖంగా 5రూపాయలతోనే అన్నం పెట్టే రోజులు వచ్చాయని అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ కు మంచి రోజులు వచ్చాయని వర్షాలతో డ్యాములన్ని జలకళలాడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఇటీవల రైల్వే కోడూరు మండలం రాఘవరాజాపురంలో ని ఒక అభిమాని రైల్వే ప్రమాదం నుండి గాయపడ్డ యువకునికి ఆర్థిక సహాయం అందజేసి అభిమానాన్ని పంతగాని నరసింహ ప్రసాద్ చూరకొన్నారు. అనంతరం స్థానిక టోల్గేట్ వద్ద వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన అభిమానులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కమతం నాగరాజు, మల్లెం హేమంత్ కుమార్, కిషోర్, బాలిశెట్టి హరి, బజారు సుబ్రమణ్యం, బత్తల శివ, పఠాన్ మౌలా, గాలిశెట్టి హరి, మందపాటి శంకరయ్య, జుబేర్ తోపాటు నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల టిడిపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడం సామాజిక బాధ్యత

## డాక్టర్ మౌమీతకు మద్దతుగా చిట్వేల్లో కొవ్వొత్తుల ప్రదర్శన, మానవహారం



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం శని వారం చిట్వేల్ లోని కొత్త బస్టాండ్ సర్కిల్లో కలకత్తాలో అత్యంత అమానవీయంగా అత్యాచారానికి, హత్యకు గురైన డాక్టర్ మౌమీత కు న్యాయం జరగాలని మధ్యాహ్నం భోజన విరామ సమయంలో వైద్య ఆరోగ్య శాఖ కొవ్వొత్తుల ప్రదర్శన మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించి, పెద్ద ఎత్తున వి వాంట్ జస్టిస్, మౌమీత కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నినాదాలు చేశారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం ప్రకటించారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా మానవహారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చిట్వేల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్సారీ మాట్లాడుతూ కలకత్తాలో డాక్టర్ మౌమీత అత్యాచారం, హత్య అమానవీయ ఘటనగా వాపోయారు. వైద్య వృత్తిలో పనిచేసే మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నిర్భయ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. మహిళల చట్టాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అత్యాచారం హత్య లాంటి కేసుల్లో యావజీవ ఖైదుకూడా తప్పదని హెచ్చరించారు. నిందితులను కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ సల్మా, ఆయుష్ డాక్టర్ జయప్రకాష్, హెల్త్ అసిస్టెంట్లు, స్టాఫ్ నర్సులు, ఆశాలు ఐసిడిఎస్ గ్రేడ్ వన్ సూపర్వైజర్లు విశాలాక్షి, సురేఖ రాణి,టైపిస్ట్ హరీష్, అంగన్వాడివర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమూల్ డైరీని యధావిధిగా కొనసాగించాలి

## - పాడిరైతులపై రాజకీయం చేయడం సరికాదు

## - ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ఈశ్వరయ్య




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : అమూల్ డైరీని యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం చిప్పిలి సమీపంలో ఉన్న అముల్ డైరీ ముందు పాడిరైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాల పేరుతో,సచివాలయం సిబ్బంది,వెటర్నరీ డాక్టర్లు కలిసి,వాలంటీర్లతో అముల్ డైరీకి పాలు సేకరించారని,అముల్ డైరీ వల్ల పాడి రైతులకు మంచి రేట్లు వస్తున్నాయని,ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వచ్చాక అముల్ డైరీని సమస్యల్లోకి నెట్టుతుందన్నారు.గత ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు అముల్ డైరీ నుండి పాలు కొనుగోలు చేసేదని,ఈ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లకు పాలు కొనుగోలు చేయడం మానేసిందని, ఈ నేపథ్యంలో అముల్ డైరీలో సేల్ పడిపోవడంతో యాజమాన్యం పాడి రైతులకు రేట్లు తగ్గించారని, పాలు కొనుగోలు కూడా తగ్గిస్తున్నట్లు డైరీ యాజమాన్యం చెబుతున్నారన్నారు.అనంతరం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ.రామానాయుడు మాట్లాడుతూ వైసిపి,టిడిపి రాజకీయ కక్షల కోసం పాడిరైతులను బలిచేస్తున్నారన్నారు.కక్షా రాజకీయాల కోసం రైతులను బలిచేయడం సరికాదని,అముల్ డైరీ రైతులకు మంచి రేట్లు ఇస్తుంటే అలాంటి డైరీని దెబ్బతీసి రైతులకు న్యాయం చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అముల్ డైరీని కొనసాగించి రైతులకు అండగ నిలబడుతుందా లేక అముల్ డైరీని మూసి వేసి ప్రైవేట్ డైరీలకు మేలు చేకూరుస్తుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబ,సిపిఐ చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి బండి చలపతి, మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, మాధవ్,రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

## 18మందిపై కేసులు..రూ.2లక్షల జరిమానా విధింపు



రాయచోటి, మేజర్ న్యూస్: విద్యుత్ శాఖ డిపీఈ ఎస్ఈ శ్రీనివాసబాబు ఆదేశాల మేరకు విజిలెన్స్ డిఈ రమేష్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడిన పలు ఇండ్లలో దాడులు నిర్వహించారు. శనివారం నిర్వహించిన దాడులలో విద్యుత్ చౌర్యానికి అక్రమ విద్యుత్తు వాడుతున్న 18 మం దిని గుర్తించి వారిపై రూ.2 లక్షల జరిమానా విధించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని వారిపై కఠినచర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఎడీఈ మధులత, ప్రవీణ్ కుమార్, ఏఈలు నాగరాజు, రామాంజనేయరెడ్డి, రవి, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## రామాపురం ఎస్ఐ బివి సుధాకర్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అని ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇసుక ను ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై తీవ్ర కఠిన చర్యలు తీసుకోబడుతుందని దీనిపై ఎలాంటి రాజకీయ రికమండేషన్ చేసిన వదిలే ప్రసక్తి లేదని దొరికిన ప్రతి ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేసి డ్రైవర్ తో సహా కోర్టుకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఇసుక కావాల్సిన వారు తమ ఆధార్ కార్డు అవసరమగు ఆధారాలతో ప్రభుత్వం గుర్తించిన ఇసుక డంపింగ్ వద్దకు వెళ్ళితే అక్కడ ఉచితంగా ఇసుక ఇస్తారని తెలిపారు. కొంత మంది అనుమతులేని వంకల్లో నుండి అక్రమంగా ట్రాక్టర్లతో రాయ చోటి లక్కిరెడ్డిపల్లి ప్రాంతాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని వారిపై తీవ్రంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## విద్యా కమిటీ చైర్మన్‌గా వైయస్సార్సీపి ఘనవిజయం

**ఇండ్ల ఓబులేసు ఓబులేష్**
**వైస్ చైర్మన్‌గా లక్ష్మీ తిరుపతమ్మ**



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని కొండపేట గ్రామంలో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన వైఎస్ఆర్సిపి చైర్మన్ పర్సన్ ఇండ్ల ఓబులేసు, వైస్ చైర్మన్, లక్ష్మీ తిరుం తమ్మలను స్థానిక సర్పంచ్ జయన్న ,ఎంపీటీసీ నారాయణరెడ్డి, కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తీసుకొని పాఠశాలను విద్యార్థి విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లిపోతామని వారు తెలియజేశారు. ఈ విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక ఎస్సై చిరంజీవి మరీ వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఎలాంటి ఘర్షణలకు చోటివ్వకుండా సజావుగా కొనసాగించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్వలి, హెడ్ మాస్టర్, ఎస్ మస్తాన్ వలి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థి హత్య ఘటనపై నిరసన

**మండల వైద్యాధికా డాక్టర్ మహమ్మద్ తహ**



వీరపునాయన పల్లి, మేజర్ న్యూస్ : కోల్‌కతా లో జరిగిన దారుణమైన వైద్య విద్యార్థి హత్య ఘటనపై మండల వైద్యాధికారి డా మొహమ్మద్ తాహా ఆధ్వర్యం లో వైద్యసిబ్బంది శనివారం వీరాపునాయునిపల్లి సెంటర్ నందు మానవహారంగా నిలబడి నిరసన తెలిపారు. ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని ,ఇలాంటి అవాంఛనీయమైన సంఘటనలను నిరోధించడానికి కొత్త చట్టాలను తేవాలని కోరారు.వైద్యులు సమాజానికి అత్యవసర సేవలందిస్తున్నారు.వారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. కానీ, ఇటీవలి కాలంలో వైద్యులపై జరుగుతున్న దాడులు, హింసాత్మక చర్యలు మనందరినీ కలవరపెడుతున్నాయని పేర్కొన్నారు. దయచేసి వైద్యులపై దాడులు, హింసను నిరోధించడానికి మన వంతు కృషి చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

## టీ సండ్రపల్లె లో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



గోపవరం మండలం మేజర్ న్యూస్ ఈరోజు ఉదయం 10 గంటల నుండి గోపవరం మండలం పరిధిలో పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో టి సండ్రపల్లె గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరమును శ్రీమతి కలువాయి సరిత గారు మరియు టీ సండ్రపల్లె గ్రామంలో సర్పంచ్ గోపవరం మండలం జడ్పీటీసీ జయరాం రెడ్డి గారు ప్రారంభించారు ఈ శిబిరము నందు 45 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 38 నట్టల నివారణ మందులు 15 పశువులు 72మేకలకు సాధారణ చికిత్సలకు డాక్టర్ బి శివరాం రెడ్డి గారు పశు వైద్య అధికారి డిఎల్ఓ ఏ కడప వారి ఆధ్వర్యంలో పశువైద్యులు డాక్టర్ శిరీష డాక్టర్ జి పవన్ కుమార్ డాక్టర్ హేమలత డాక్టర్ యన్ నరసింహారెడ్డి వారు నిర్వహించినారు ఈ శిబిరం నందు పశువైద్యసహాయకులు వెంకటేష్ రమేష్ లక్ష్మినరసమ్మ డేవిడ్ అరుణ పవిత్ర ప్రసన్న గారు తదితరులు వైద్య శిబిరం వారు పాల్గొన్నారు

## డాక్టర్ మోంబితా అత్యాచారంకి నిరసన



పులివెందుల అర్బన్. మేజర్‌న్యూస్ : కోల్‌కతాలోని ఆర్‌జికె ఆర్ మెడికల్ కళాశాల యందు చదువుతున్న విద్యార్థిని మోంబితా అత్యాచారానికి గురై హత్య చేయబడిన సంఘటనకి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం లో భాగంగా పులివెందులలోని డాక్టర్ వైయస్ఆర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాల వైద్యులు మరియు వైద్య సిబ్బంది ఆసుపత్రి కి వచ్చిన రోగులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందితులను వీలైనంత తొందరగా శిక్షించాలని, వైద్యులను తగిన రక్షణ కల్పించాలని కోరారు. ఇకపైన ఇలాంటి దాడులను సహించేది లేదని,దాడులకు పాల్పడకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## పులివెందుల రూరల్ సీఐగా వెంకటరమణ



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల రురల్ సీఐగా వెంకటరమణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా మట్కా గుట్కా పేకాట ఇసుక అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి ఉంచడం జరుగుతుందని, తప్పుడు కార్యక్రమాలు నిర్వహించే వారిపై ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడే లేదని శాంతి భద్రతలను పరిరక్షిస్తానని, పులివెందుల రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. అనంతరం తోటి పోలీసు ఉద్యోగస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన గండి క్షేత్రం

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం మారెళ్ళ మడక పంచాయతీ పరిధిలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం గండి క్షేత్రం శనివారం భక్తులతో కిక్కిరిసింది. రెండో శ్రావణ శనివారం కావడంతో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి తరలి రావడంతో గండి క్షేత్రం భక్తులతో పోటెత్తింది. అంచనాకు మించి భక్తులు రావడంతో అధికారులు కూడా తగు జాగ్రత్తలు తీసుకున్నారు ఈవో వెంకటసుబ్బయ్య, అర్చకులు కేసరి స్వామిలు భక్తులు ఎవరు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు చేపట్టారు. వెంకటసుబ్బయ్య, కేసరి స్వామిలు తీసుకున్న చర్యల పట్ల భక్తులు హర్షం చేశారు. ముందు జరిగే మూడు నాలుగు శనివారాలలో కూడా భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వెల్లడించారు.

## నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**



ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమన్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతనంగా అమలులోకొచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్‌కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచుకుని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కోర్టు ట్రయల్ సందర్భంలో సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కూడా సమర్ధవంతంగా కేసు విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ లు డి.భాస్కర్ రెడ్డి, సయ్యద్ హాషం, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**ఎం.డి. డాక్టర్ కోరా చంద్ర ఓబుల్ రెడ్డి**



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: సుగర్, థైరాయిడ్ రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని ఎం.డి. డాక్టర్ కోరా చంద్ర ఓబుల్ రెడ్డి అన్నారు శనివారం నగరంలోని ఎర్రముక్కపల్లె పిఎఫ్ కార్యాలయం ఎదురుగా "భాటియా డయాబెటిస్ ఎండోకేర్ సెంటర్"ను ఆయన తన తల్లిదండ్రులు కోరా ఓబుల్ రెడ్డి,కొండమ్మల చేత లాంఛనంగా ప్రారంభించారు అనంతరం డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సుగర్ వ్యాధికి ప్రత్యేక చికిత్స చేయడం జరుగుతుందని చెప్పారు చాలా మంది సుగర్ వ్యాధిని మొదటి దశలోనే చూపించక పోవడం వల్ల కాళ్ళు, చేతులు పోగొట్టుకుం టున్నారని అన్నారు.సుగర్ థైరాయిడ్ రోగులకు సులభంగా చికిత్స అందించి నయం చేయడం జరుగుతుందని చెప్పారు ఈ సెంటర్ నందు ఆధునిక సాంకేతిక పరికరాలు ఉన్నాయని వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ఇక్కడే చేసి ఎంతటి వ్యాధి నైనా చికిత్స ద్వారా తగ్గించడం జరుగుతుందని చెప్పారు అనంతరం డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి సతీమణి ఫెథాలజిస్ట్ డాక్టర్ అమరావతి మాట్లాడుతూ రక్తంలో ఏ సమస్య ఉన్న చికిత్స ద్వారా నయం చేయడం జరుగుతుందని చెప్పారు తల, గర్భాశయం లో రక్తం గడ్డ కట్టడం ద్వారా ఎదురయ్యే సమస్యలను నయంచేస్తామన్నారు ఎందుకంటే ఇక్కడ ఆధునిక ల్యాబ్ సౌకర్యం ఉందని చెప్పారు ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించు కోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ బూబ్ పీరా, డాక్టర్ గణేష్,ఫైయాజ్ నవాజ్, డాక్టర్ ఎం వి సుబ్బారెడ్డి, రిటైర్డ్ డిఎస్పీ రాజశేఖరరెడ్డి, మానవతా డా.ఎ.రామాంజులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ సంకటహర గణపతి తృతీయ వార్షికోత్సవం



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని శ్రీ ఈశ్వరి దేవి మఠం నందు ఆలయ ప్రాంగణంలో కొలువైన శ్రీ సంఘటహర గణపతి స్వామివారి ప్రతిష్ట తృతీయ వార్షికోత్సవం ఈనెల 18న ఘనంగా జరుగునున్నట్లు కార్య నిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు జగన్మాత శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమార స్వాముల వారి ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయి . గత 21 ,8, 2021 ప్రతిష్ట అయి నేటికీ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటలకు నుండి శ్రీ సంకటహర గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. 8 గంటలకు వేద స్వస్తి అభిషేకం దూరా యుగ్మ( గరిక) పూజ 11 గంటలకు హెూమం పూర్ణహూతి 12 గంటలకు ప్రసాద వినియోగం నిర్వహించను. ఈ కార్యక్రమంలో భక్తులు ఉభయ దాతలుగా పాల్గొనవచ్చు అలాగే స్వామివారికి 108 గరిక పూజలను తదితరులు పత్ర పుష్ప ఫలాలను సమర్పించి ఈ వార్షికోత్సవ పూజ హెూమం నందు పాల్గొని తీర్థం ప్రసాదములు స్వీకరించవలసిందిగా కోరుచున్నాము. శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు కోరుచున్నాము.

## గంజాయి విక్రేతలు అరెస్ట్

**3కిలోల గంజాయి స్వాధీనం**



కడప క్రైమ్ మేజర్ న్యూస్: ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కడప ఇంచార్జి డిఎస్పీ ఎన్ సుధాకర్ పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ అధికారులు మరియు చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రిమ్స్( పోలీస్ స్టేషన్), చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజరాజేశ్వర్ రెడ్డి సిబ్బంది తోటి నిఘా ఉంచి సిబ్బందితో కలిసి శనివారం కడప టౌన్, తాడిపత్రి టు తిరుపతి బైపాస్ రోడ్డులోని చలమారెడ్డిపల్లి క్రాస్ రోడ్డు వద్ద గంజాయి విక్రయిస్తున్న మహేష్ మరియు నిమ్మకాయల టైటస్ మనోహర్ అను వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1) సుమారు 3 కేజీల గంజాయి, 2) ఒక వివో సెల్ ఫోన్, 3) రూ.6500/- లు నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు, వారు సదరు గంజాయిని విశాఖపట్నం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి అక్రమ రవాణా చేసుకుని తీసుకుని వచ్చి ఇక్కడ అమ్ముతున్నట్లు తెలిపినారని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇంచార్జీ ఇన్స్పెక్టర్ శ్రీ సీతారామిరెడ్డి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రిమ్స్ పోలీస్ స్టేషన్), చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజరాజేశ్వర రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించినారు.

# అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

## రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నదానం పుణ్యకార్యమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి, టిటిడి పాలకవర్గ మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. శ్రావణమాసం 2వ శనివారం పురస్కరించుకొని రాయ చోటీ పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో గ్రూప్ థియేటర్ సమీపంలో మాండవ్య నది ఒడ్డున వెలిసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నందు తెలుగుదేశం నాయకుడు మన్నేరు రామాంజ నేయులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు పవిత్రమైన శ్రావణ మాసంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందని యమ న్నారు.ప్రతి ఒక్కరు భక్తిభావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మం చి పనులు చేయాలని సూచించారు. ప్రముఖ ఆలయ కమిటీ సభ్యులు వాకా అన్నయ్య, మన్నేరు రామాంజనేయులుకు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజ లు నిర్వ హించారు. కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, లాయర్ సతీష్ రెడ్డి, సురేంద్ర, బడిశెట్టి రవికుమార్, మంత్రి రెడ్డయ్య, సుగవాసి ఈశ్వర్, యడం సుధీర్, భూపతి, వెంకటేశ్వర్లు,కటారు శివ, మన్నేరు రాజా, మన్నేరు శేఖర్, మన్నేరు శివ, కేసి ప్రసాద్, సివి ప్రసాద్, త్యాగరాజు, ఏనుగుల విశ్వనాథ, పసుపులేటి నాగేంద్ర, రమణ, రవి, పెరికల రెడ్డన్న, అకౌంటెంట్ ప్రసాద్, వేంకటాద్రి, ప్రసాద్, సుగవాసి బాలరామ్, సుగవాసి వంశీ, కళామందిర్ రాజా, తిమ్మయ్య, సహాదేవా, ముని, అనూన, రెడ్డి పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సత్కరించిన తెదేపా నేతలు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరిం చిన మండల ఎస్సై చిరంజీవిని శని వారం మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు శనివారపు మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఆయనను మర్యాద పూర్వ కంగా కలిసి ఘనంగా సాల్వాతో సత్కరించి పూల గుచ్చులు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పం చ్ ప్రతి నిధి నరసిం హారెడ్డి బొడ్డే వెంకటరమణా నాయుడు పాల్గొన్నారు.

# కోమటివానిచెరువులో కొనసాగుతున్న వ్యర్థాల తొలగింపు

– పనులను పర్యవేక్షిస్తున్న టిడిపి నాయకులు జెసిబి మధు





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు పట్టణం నడిబొడ్డులో ఉన్న కోమటివాని చెరువులో వ్యర్థాల తొలగింపు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది.టిడిపి నాయకులు జెసిబి మధు సూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఈ పనులు కొనసాగుతున్నాయి.ఈ సందర్భం గా శనివారం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో అధిక వర్షాల ధాటికి చెరువు నిండిపోయి మురుగునీరు,వర్షపు నీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్క రించే చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా చెరువులోని వ్యర్థాలను తొలగించి,చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయాలని సూచించారన్నారు.ఆయన సూచనలు మేరకు గత మూడు రోజుల నుండి కోమటివాని చెరువులో వ్యర్థాల తొలగింపుతో పాటు చెరువుకట్టను శు భ్రం చేస్తున్నామన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎమ్మెల్యే జహా పెద్దపేట వేస్తున్నారని,అందులో తనను భాగస్వామి చేయడం పట్ల ఆనందంగా ఉందన్నారు.ఎమ్మెల్యే సహకారంతో మదనపల్లి పట్టణాన్ని సుందరంగా తయారు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జిని పరామర్శించిన చమర్తి

## ఎల్లవేళలా కార్యకర్తకు అందుబాటులో ఉంటా రాజు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధ వటం మండలం జంగాలపల్లి గ్రామ పంచాయతీ కమ్మ పాలెంలో శనివారం అన్నమయ్య జిల్లా తెలు గు దేశం పార్టీ పార్లమెంట్ అధ్య క్షులు చమ్మర్తి జగన్మోహన్ రాజు పాల్గొని మండల తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు ఆరోగ్య సమస్యలపై తన నివాసంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు పూర్తిగా త్వరగా ఆరోగ్య వంతు లై పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన అన్నారు ఈ సంద ర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరికి నేను అందుబాటులో ఉంటానని మనకందరికీ నాయ కుడు చంద్రబాబు నాయుడు ఒక్కడే అని కార్యకర్తలను ఉద్దేశించి తెలియ జేశారు వచ్చే నెలలో జరగబోవు రెవెన్యూ సదస్సులో వైకాపా ప్రజా ప్రతి నిధులు అడ్డ గోలుగా ప్రభుత్వ భూములు, స్థలాలు, నిరుపేదల పట్టా గృహాల స్థలాలు కొట్టేసిన వారి భూకబ్జాలు వెలికి తీయాలని ఆయన అన్నారు రాబోయే జెడ్పి టిసి ఎంపిటిసి ఎలక్షన్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా మనం సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, ఒంటిమిట్ట మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీని వాసు నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్, జోహా ర్ భాష, మైనార్టీ నాయకులు, డాక్టర్ వీరభద్రుడు, బీసీ నాయకులు, రాజేంద్ర ప్రసాద్ యాదవ్, చెమ్మర్తి మహేష్‌రాజు, బాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్ర, ప్రతాప్‌రెడ్డి, సిద్దయ్య, భాకరాపేట సర్పంచి ప్రతి నిధి, ప్రతాప్‌నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగమ నరసిం హారెడ్డి, బొడ్డే రమణా నాయుడు జాజాల రవీంద్ర, నటశేఖర్, పుత్తా విజయ్ భాకరా పేటయూత్, శ్రీనివాసులు, సుబ్బయ్యనాయుడు, కాడే రెడ్డయ్య నాయుడు, కాడే నరేంద్ర భూపతినాయుడు, నరేష్, బాల నరసింహులు, స్థానికులు, మురళినాయుడు, రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రా మ పంచాయతీ కడప చెన్నై రహ దారి కనుములోపల్లి సమీపాన వెలసి ఉన్న మందగిరి శనీశ్వర స్వామి ఆల యంలో శనివారం శని త్రయోదశి సంద ర్భం గా భక్తులు పోటెత్తారు ఆలయ ప్రధాన అర్చ కులు సిద్ధవటం సుబ్రహ్మణ్యం శాస్త్రి మాట్లా డుతూ శని త్రయోదశి సందర్భంగా గణపతి పూజ, కలిశ స్థాపన, పుణ్య వాహచనం, పాలాభిషేకం, తైలాభిషేకం పూజలు నిర్వహించామని, అనంతరం భక్తులు స్వామివారికి తైలాభిషేకం చేశారని ఆయన అన్నారు ఈ సందర్భంగా శనీశ్వర స్వామి భక్తులు మాట్లాడుతూ శని గ్రహ దోష నివారణకై స్వామిని దర్శించాలని ఉద్యోగ సంతాన కుటుంబ సమస్యలు తొలగిపోతాయని భక్తులు తెలియజేశారు.

# పీటీఎంలో వైద్యులు నిరసన



పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండల కేంద్రం లో స్థానిక వైద్యులు నిరసన కార్య క్రమం చేపట్టారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్ కతా నగరంలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై అత్యా చారం, హత్యకు నిరసనగా శనివారం దేశ వ్యాప్తంగా వైద్య సేవలు బంద్ చేపట్టాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చిన సందర్భంగా స్థానిక షిఫా హెల్త్ క్లినిక్ వద్ద వైద్యురాలు అస్రా ఖాన్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యాచార ఘటనకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు అస్రా ఖాన్, ఆర్ఎంపిలు నాగరాజు, శ్రీనివాసులు, సిస్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే సేవలు అభినందనీయం

## ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రూరల్ సీఐ రామాంజనేయులు



రాజంపేట: సమాజ శ్రేయస్సు కోసం ఏపీయూడబ్ల్యూజే సేవలు అభినం దనీయమని రూరల్ సీఐ రామాంజనేయులు, విజన్స్ స్వ చ్ఛం ద సేవా సంస్థ వ్యవస్థాప కు లు పోతుగుంట రమేష్ నాయుడు కొనియాడారు. ఏపీయూ డబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామ సుబ్బారెడ్డి పిలుపుమేరకు శనివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముం దుగా పాత్రికేయులు ఏరియా ఆసుపత్రి నందు గర్భిణీలు, బాలిం తలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం పాత బస్టాండు కూడలి లో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు రుచి కరమైన భోజనం వడ్డించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ సిఐ రామాంజ నేయులు, విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారిరు వురూ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజాస్వామ్య మూల స్థంభంలా తమదైన పాత్ర నిర్వహిస్తూనే ఇలాంటి సమాజ హితమైన సేవలు అందించడం అభినంద నీయమని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర విశిష్టమైనదని, ఇందుకు ఏపియుడబ్ల్యూజే యూనియన్ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులో పాత్రికే యులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శవం తంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అన్నమయ్య జిల్లా ఉపా ధ్యక్షులు బచ్చేటి భాస్కర్, శ్రీ అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐసి వెంకట రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కళ్యాణ్,సంయుక్త కార్యదర్శి మందా శివయ్య,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, సంయుక్త కార్య దర్శి తుపాకుల సురేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఓబులేష్,యూనియన్ నాయ కులు శ్రీహరి, వెంకటసుబ్బయ్య, సునీల్, నరసింహ, నాగేంద్ర, దుర్గయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగే బీసీ అసెంబ్లీని జయప్రదం చేయండి

– బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి పార్టీ కార్యాలయంలో బీసీ సంఘాలతో సమావేశం నిర్వ హించి బీసీ అసెంబ్లీ రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ బీసీ సంఘాల నాయకులు కరపత్రాలను శనివారం ఆవిష్క రించారు.ఈ నెల 20 మంగళవారం శ్రీపాద హోటల్, విజయవాడ నందు బీసీ కులగణన అంశంపై బీసీ అసెంబ్లీ నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు,రజక సంఘం నాయకులు శివ, ఈడిగ గౌడ్ సంఘం నాయకులు ప్రసాద్,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అరుణ్, మేదర సంఘం నాయకులు అర్జున్,వడ్డెర సంఘం నాయకులు ప్రసాద్, తొగట వీర క్షత్రియ సంఘం నాయకులు రవితేజ పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి, వైసిపి, టిడిపిలు కేవలం బీసీలను ఓట్ల యంత్రాలుగా చూస్తూ అధికా రంలోకి వచ్చి 50 శాతం ఉన్న బీసీలకు కేవలం 10 శాతం మాత్రమే రాజ కీయాల్లో ఎమ్మెల్యే ఎంపీ స్థానాలు కల్పించడం వారి సామాజిక వర్గాలకు 50 శాతం ఎమ్మెల్యే ఎంపీ స్థానాలే కాకుండా మంత్రులు ముఖ్యమంత్రి స్థానాలను కట్టబెట్టు కుంటున్నారని ఆరోపించారు. బీసీలతోనే అధికారంలోకి వచ్చామని చెప్తున్న తెలుగుదేశం పార్టీ వెంటనే బీసీ కులగణన చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో జరగబోవు బీసీ కులగణన అంశంపై బీసీ అసెంబ్లీ – రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ కుల సంఘ నాయకులు,బీసీ నాయకులు, బీసీ సంఘాలు,బీసీ మేధావులు ప్రజాస్వామిక వాదులు అందరూ రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బాలాజీ, శివ, సంధ్య, కిషోర్, సోముశేఖర్, మల్లికార్జున, చంద్ర, హరి, మహేష్ పాల్గొన్నారు.

# బి. కొత్తకోట సీఐగా రాజారెడ్డి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట సీఐగా కె.రాజారెడ్డి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయన గతంలో నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ సూర్యనారాయణ అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాఖా పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా సీఐ రాజారెడ్డికి పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# ఎట్టకేలకు వాయిదా పడ్డ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని ముసల్ రెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సిద్దకిచ్చాయనపల్లె పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక శనివారం వాయిదా పడింది. ఈ ఎన్నిక ఈనెల 8వ తేదీ జరగాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడిందని అధికారులు తెలిపారు. మొత్తం 13 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో ఒకరు చైర్మన్, వైస్ చైర్మన్ మిగిలినవారు సభ్యులుగా ఉంటారు. వైసీపీకి చెందినవారు ఏడు మంది, టీడీపీకి చెందినవారు ఆరుగురు ఉన్నారు. వైసిపి వారు ఎన్నిక జరపమని పట్టుపడడంతో టిడిపి వారు ఎలాగైనా ఓడిపోతామని తెలిసి ఎన్నికకు సహకరించలేదు. తెలుగుదేశం వైసిపి వారు ఇరువర్గాలు చైర్మన్ పదవికి పోటీ పడడంతో ఈ ఎన్నిక వాయిదా పడింది. పాఠశాల వద్ద ఇరువర్గాల వారు భారీ స్థాయిలో మోహరించడంతో ఘర్షణలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఏ ఎల్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అధికారి విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాల అంకిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంజీవ కుమార్ ఎస్సై కొండారెడ్డి మరియు సిబ్బంది ఎలాంటి గొడవలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి

**డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి,**




పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : ఈ నెల 9 వ తేదీ కలకత్తా నగరంలో పీజీ వైద్య విద్యార్థి పై జరిగిన ఘటనపై పోరుమామిళ్లలో శనివారం డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోరుమామిళ్లలోనిగాంధీ బొమ్మ సెంటర్ నుండి డాక్టర్లు అందరూ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్ళారు. అనంతరం వారు మాట్లాడుతూ కలకత్తాలో ఘటన జరిగి 8 రోజులు అయినను దోషులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు: మన దేశం ఇంత అభివృద్ధి చెందిన కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉండడం అమానుషం అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయరాములు, నాగేంద్ర, రమణారెడ్డి, బాలకృష్ణ, శివకృష్ణ, కార్తీక్, అఖిల, లక్ష్మి, మృదుల , సృజన, హెల్త్ ఎడ్యుకేటర్ సాదు వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులు యుద్ధ సైనికుల్లా అప్రమత్తంగా ఉండాలి

## కలకత్త ఘటనపై వైద్యులు నిరసన







రాయచోటి, మేజర్ న్యూస్: ఈ నెల 9వ తేదీన కలకత్తా ఆర్ జి కార్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యురాలపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన సంఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఒపిలను నిలిపివేసి నిర సన తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుప్రతి వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీరియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు కలకత్త సంఘటనకు సంఘీభావంగా రాయచోటిలోని డాక్టర్లు నిరసన తెలిపా మన్నారు. కలకత్తాలో డ్యూటిలో వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేయడం బాధకరం అన్నారు. ప్రభుత్వ వృత్తి లో పనిచేసే వైద్యులకు రక్షణ అవసరం అన్నారు. ఇందుకోసం సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తీసుక రావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దోషులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ హరిణి మాట్లాడుతూ వైద్యు లకు 24గంటలు సెక్యూరిటీ కల్పించాలన్నారు. కలకత్త ఘటనపై సిబిఐ అధి కారులు నిక్కచ్చిగా వ్యవహరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. చిన్నతనం నుంచి పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధానికి సైనికులు ఏ విధంగా సిద్దంగా ఉంటారో అదే విధంగా వైద్యులు, వైద్య సిబ్బంది డ్యూటీలో రక్షణ కవచాలను సిద్దం చేసుకుని ఉండాలన్నారు. హత్య చేసిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించడంతో పాటు మరణశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ వెంకట శివ మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాత్రివేళలో డ్యూటీలో ఉన్న ప్రతి డాక్టర్, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పెప్పర్ స్ప్రేలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎవ్వరైనా అనుమతులుగా వ్యవ హరిస్తే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ డెవిడ్ సుకుమార్, డాక్టర్ బయారెడ్డి, డాక్టర్ కృష్ణా నాయక్, డాక్టర్ రత్నం, డాక్టర్ రామచంద్రుడు, డాక్టర్ జీనత్ బేగం, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ మాదవిలత, డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ నజ్మి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉషా రాణి, డాక్టర్ శ్రావణి డాక్టర్ అర్చన రెడ్డి, డాక్టర్ రజిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ రమేష్ రాజు, డాక్టర్ రామరాజు, స్టాప్ నర్సులు, నర్సులు పాల్గొన్నారు.

# ఘనంగా పంతగాని జన్మదిన వేడుకలు

**అంబరాన్ని అంటిన సంబరాలు ...భారీగా హాజరైన అభిమానులు**

**అన్నదానం, ఆర్థిక సహాయం ... పార్టీకి, ఫ్యామిలీ కి,అభిమానులకు రుణపడి ఉంటా..**





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్బీ టిడిపి సాంస్కృత విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రంలో ఆయన కార్యాలయంలో అభిమానులు, నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో కేక్ ను కట్టేసి అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందని, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ, తన కుటుంబం లాంటి అభిమానులు, నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తన తల్లిదండ్రులు జన్మనిస్తే, తన కుటుంబం తనను ముందడుగు వేసేలా చేసిందని, తెలుగుదేశం పార్టీ తనను అక్కున చేర్చుకొని సొంత కుటుంబ సభ్యునిగా ఆదరిస్తుందని, తన కష్టనష్టాల్లోనూ తనకు తోడుగా ఉన్న ప్రతి టిడిపి నాయకునికి, కార్యకర్తకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు రుణపడి ఉంటానని ఆయన తెలియజేశారు. ఫ్యామిలీ, పార్టీ, తన ఆత్మీయుల కోసం ఎంతవరకు కష్టపడడానికైనా తాను సిద్ధంగా ఉంటానని, ముఖ్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు సహాయాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో ప్రతి జన్మదినానికి ఏదో ఒక కార్యక్రమం చేపడతానని, అతి త్వరలోనే మంచి కార్యక్రమాలతో మీ ముందుకు వస్తానని ఆయన తెలియజేశారు. పంతగాని జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు అనేక చోట్ల అన్నదాన కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తనకు అభిమానిగా ఉన్న రాఘవ రాజపురం (సత్రం)కు చెందిన డోల హరీష్ రైలు ప్రమాదంలో గాయపడటంతో అతనిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## బి. కొత్తకోట సీఐగా రాజారెడ్డి



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట సీఐగా కె.రాజారెడ్డి శనివారం బాధ్యతలు తీసు కున్నారు. ఈయన గతంలో నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడ కు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ సూర్యనారాయణ అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాల యానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాఖా పరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా సీఐ రాజారెడ్డికి పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## ఎట్టకేలకు వాయిదా పడ్డ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని ముసల్ రెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సిద్దకిచ్చాయనపల్లె పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక శనివారం వాయిదా పడింది. ఈ ఎన్నిక ఈనెల 8వ తేదీ జరగాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడిందని అధికారులు తెలిపారు. మొత్తం 13 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో ఒకరు చైర్మన్, వైస్ చైర్మన్ మిగిలినవారు సభ్యులుగా ఉంటారు. వైసీపీకి చెందినవారు ఏడు మంది, టీడీపీకి చెందినవారు ఆరుగురు ఉన్నారు. వైసిపి వారు ఎన్నిక జరపమని పట్టుపడడంతో టిడిపి వారు ఎలాగైనా ఓడిపోతామని తెలిసి ఎన్నికకు సహకరించలేదు. తెలుగుదేశం వైసిపి వారు ఇరువర్గాలు చైర్మన్ పదవికి పోటీ పడడంతో ఈ ఎన్నిక వాయిదా పడింది. పాఠశాల వద్ద ఇరు వర్గాల వారు భారీ స్థాయిలో మోహరించడంతో ఘర్షణలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికను వాయిదా వేస్తున్నట్టు ఏ ఎల్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అధికారి విశ్వనాధ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాల అంకిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంజీవ కుమార్ ఎస్సై కొండారెడ్డి మరియు సిబ్బంది ఎలాంటి గొడవలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

### డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి,




పోరుమామిళ్ల, మేజర్న్యూస్ : ఈ నెల 9 వ తేదీ కలకత్తా నగరంలో పీజీ వైద్య విద్యార్థి పై జరిగిన ఘటనపై పోరుమామిళ్లలో శనివారం డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోరుమామిళ్లలోనిగాంధీ బొమ్మ సెంటర్ నుండి డాక్టర్లు అందరూ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్ళారు. అనంతరం వారు మాట్లాడుతూ కలకత్తాలో ఘటన జరిగి 8 రోజులు అయినను దోషులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు: మన దేశం ఇంత అభివృద్ధి చెందిన కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉండడం అమానుషం అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయరాములు, నాగేంద్ర, రమణారెడ్డి, బాలకృష్ణ, శివకృష్ణ, కార్తీక్, అఖిల, లక్ష్మి, మృదుల , సృజన, హెల్త్ ఎడ్యుకేటర్ సాదు వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులు యుద్ధ సైనికుల్లా అప్రమత్తంగా ఉండాలి

## కలకత్త ఘటనపై వైద్యులు నిరసన







రాయచోటి, మేజర్ న్యూస్: ఈ నెల 9వ తేదీన కలకత్తా ఆర్ జి కార్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యురాలపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన సంఘటనపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఒపిలను నిలిపివేసి నిర సన తెలి పారు. కార్యక్రమంలో పట్టణంలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుప్రతి వైద్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీరియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు కలకత్త సంఘటనకు సంఘీభావంగా రాయచోటిలోని డాక్టర్లు నిరసన తెలిపా మన్నారు. కలకత్తాలో డ్యూటిలో వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేయడం బాధకరం అన్నారు. ప్రభుత్వ వృత్తి లో పనిచేసే వైద్యులకు రక్షణ అవసరం అన్నారు. ఇందుకోసం సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తీసుక రావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దోషులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ హరిణి మాట్లాడుతూ వైద్య లకు 24గంటలు సెక్యూరిటీ కల్పించాలన్నారు. కలకత్త ఘటనపై సిబిఐ అధి కారులు నిక్కచ్చిగా వ్యవహరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. చిన్నతనం నుంచి పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధానికి సైనికులు ఏ విధంగా సిద్దంగా ఉంటారో అదే విధంగా వైద్యులు, వైద్య సిబ్బంది డ్యూటీలో రక్షణ కవచాలను సిద్దం చేసుకుని ఉండాలన్నారు. హత్య చేసిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించడంతో పాటు మరణశిక్ష విధించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ వెంకట శివ మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాత్రివేళలో డ్యూటీలో ఉన్న ప్రతి డాక్టర్, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పెప్పర్ స్ప్రేలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎవ్వరైనా అనుమతులుగా వ్యవ హరిస్తే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ డెవిడ్ సుకుమార్, డాక్టర్ బయారెడ్డి, డాక్టర్ కృష్ణా నాయక్, డాక్టర్ రత్నం, డాక్టర్ రామచంద్రదు, డాక్టర్ జీనత్ బేగం, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ మాదవిలత, డాక్టర్ మహేశ్వర రాజు, డాక్టర్ నజ్మి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉషా రాణి, డాక్టర్ శ్రావణి డాక్టర్ అర్చన రెడ్డి, డాక్టర్ రజిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ రమేష్ రాజు, డాక్టర్ రామరాజు, స్టాప్ నర్సులు, నర్సులు పాల్గొన్నారు.

# ఘనంగా పంతగాని జన్మదిన వేడుకలు

## అంబరాన్ని అంటిన సంబరాలు ...భారీగా హాజరైన అభిమానులు
## అన్నదానం, ఆర్థిక సహాయం ... పార్టీకి, ఫ్యామిలీ కి,అభిమానులకు రుణపడి ఉంటా..





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్బీ టిడిపి సాంస్కృత విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రంలో ఆయన కార్యాలయంలో అభిమానులు, నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలలో భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో కేక్ ను కట్టేసి అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందని, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ, తన కుటుంబం లాంటి అభిమానులు, నాయకులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, తన తల్లిదండ్రులు జన్మనిస్తే, తన కుటుంబం తనను ముందడుగు వేసేలా చేసిందని, తెలుగుదేశం పార్టీ తనను అక్కున చేర్చుకొని సొంత కుటుంబ సభ్యునిగా ఆదరిస్తుందని, తన కష్టనష్టాల్లోనూ తనకు తోడుగా ఉన్న ప్రతి టిడిపి నాయకునికి, కార్యకర్తకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు రుణపడి ఉంటానని ఆయన తెలియజేశారు. ఫ్యామిలీ, పార్టీ, తన ఆత్మీయుల కోసం ఎంతవరకు కష్టపడడానికైనా తాను సిద్ధంగా ఉంటానని, ముఖ్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు సహాయాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో ప్రతి జన్మదినానికి ఏదో ఒక కార్యక్రమం చేపడతానని, అతి త్వరలోనే మంచి కార్యక్రమాలతో మీ ముందుకు వస్తానని ఆయన తెలియజేశారు. పంతగాని జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు అనేక చోట్ల అన్నదాన కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తనకు అభిమానిగా ఉన్న రాఘవ రాజపురం (సత్రం)కు చెందిన డోల హరీష్ రైలు ప్రమాదంలో గాయపడటంతో అతనిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**సి.ఐ పురుషోత్తం రాజు**



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లలో విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు విద్యార్థుల కు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ పురుషోత్తం రాజు సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్ట్, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.ఐ పురుషోత్తం రాజు తెలియజేశారు.

## 17 మద్యం బాటిళ్లు స్వాధీనం



రాజుపాలెం,మేజర్ న్యూస్: మండల పరిధిలోని అర్కట వేముల గ్రామానికి చెందిన ఓబులపతి నరసింహులు అనే వ్యక్తి వద్ద నుండి శనివారం 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రాజుపాలెం ఎస్ ఐ కె. వెంకటరమణ తెలిపారు. అక్రమంగా నరసింహులు మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం తెలుసుకొని అతను వద్దనున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు.

## యూనివర్సల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి**




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని యూనివర్సల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి శనివారం పాఠశాల వద్ద పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి అనుమతి లేకుండా నర్సరీ నుంచి పదో తరగతి వరకు యూనివర్సల్ అనే పాఠశాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం పీడిస్తూ నడుపుతున్నటువంటి యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా రికగ్నిషన్ తొమ్మిదో తరగతి వరకు వేరే పాఠశాల పేరుతో ఉంది అదే పేరుతో అదే గుర్తింపును యూనివర్సల్ పేరుతో మార్చి ఫీజుల దోపిడీ జరుగుతోంది. అదేవిధంగా యూనివర్సల్ అనే పేరుతో ప్రచారం చేస్తూ, స్కూల్ వ్యాన్ మీద కూడా అదే పేరుతో ప్రచారం చేసుకుంటున్నటువంటి యూనివర్సల్ పాఠశా లపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చారి, మండల ఉపాధ్యక్షులు వంశీ, మండల నాయకులు మధు, సంజయ్, నరసింహ, వినయ్, పండు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పందగా వ్యక్తి మృతి



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెద్దలేబాక గ్రామం అరుంధతి వాడకు చెందిన చిన్న గురువిగాండ్ల మునికుమార్ 24 అనే వ్యక్తి అనుమానస్పదగా మృతి చెందాడు, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న ముని కుమార్ టక్టర్ కి వెళ్లి శనివారం తెల్లవారిజామున ఇంటికి వచ్చి గుండెల్లో నొప్పిస్తుందని తెలపడంతో కమలాపురం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు, చికిత్స చేస్తుండగా నోట్లో బురుగు రావడంతో వారు భయపడి తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మునికుమార్ మరణించినట్లు డాక్టర్లు తెలిపారు, ఈ విషయంపై అనుమానం రావడంతో తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు మృతుడి బాడీని పోస్టుమార్టం నిమిత్తము కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపిన పోలీసులు..

## ఎస్సీ జన సంఘం నూతన కమిటీ

ప్రొద్దుటూరు రూరల్, మేజర్‌న్యూస్ ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిరాజు ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్&బి గెస్ట్ హౌస్ లో శనివారం మధ్యాహ్నం నూతన కమిటీ ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీలో కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దముడియం చెందిన పుల్లన్న . కడప జిల్లా అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు శ్రీనివాస్ నగర్ కు చెందిన కిట్టా ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిరాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

## వైద్య సిబ్బందికి రక్షణ భాధ్యత ప్రభుత్వానిదే



వల్లూరు మేజర్‌న్యూస్: కొల్‌కత్తాలో జరిగిన ట్రైనీ పి.జి. డాక్టర్ లైంగికంగా, సామూహికంగా డాక్టర్‌ను లైగింగా సామూహిక హత్యాచార ఘటనపై స్థానిక మైదుకూరు హాస్పిటల్ నుంచి డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది ర్యాలీగా స్థానిక ఎంపిడివో కార్యాలయం వరకు నిర్వహించారు. కకోల్‌కత్తాలో వైద్యురాలపై రేప్ అండ్ మర్డర్ జరగడంతో దేశమంతా నిరసన తెలపడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పరంజ్యోతి, శివ నాయక్, గాయత్రి, స్టాఫ్‌నర్సులు ప్రమీల, సుధారాణి, సుభద్ర, దీవెనమ్మ, పారామెడికల్ సిబ్బంది, ఆనంద్ రెడ్డి, కవిత, భాష, ప్రసాద్, సుబ్రమణ్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

**డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కళ్యాణ్ చక్రవర్తి,**




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఈ నెల 9 వ తేదీ కలకత్తా నగరంలో పీజీ వైద్య విద్యార్థి పై జరిగిన ఘటనపై పోరుమామిళ్లలో శనివారం డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోరుమామిళ్లలోనిగాంధీ బొమ్మ సెంటర్ నుండి డాక్టర్లు అందరూ అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్ళారు. అనంతరం వారు మాట్లాడుతూ కలకత్తాలో ఘటన జరిగి 8 రోజులు అయినను దోషులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు: మన దేశం ఇంత అభివృద్ధి చెందిన కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉండడం అమానుషం అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయరాములు, నాగేంద్ర, రమణారెడ్డి, బాలకృష్ణ, శివకృష్ణ, కార్తీక్, అఖిల, లక్ష్మి, మృదుల , సృజన, హెల్త్ ఎడ్యుకేటర్ సాదు వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక దారుల అరెస్ట్



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: రామాంజనేయపురం సమీపంలో గల పెన్నానది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నటువంటి ఐదుగురు వ్యక్తులను గురువారం సీఐ నరేష్ బాబు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని నుండి ఒక జెసిబి, ఒక లారీ సాధన పరుచుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నేరమని ఇసుక అక్రమ రవాణా చేసిన ఎడల చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.

## ఎట్టకేలకు వాయిదా పడ్డ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని ముసల్ రెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధకిచ్చాయనపల్లె పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక శనివారం వాయిదా పడింది. ఈ ఎన్నిక ఈనెల 8వ తేదీ జరగాల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడిందని అధికారులు తెలిపారు. మొత్తం 13 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో ఒకరు చైర్మన్, వైస్ చైర్మన్ మిగిలినవారు సభ్యులుగా ఉంటారు. వైసీపీకి చెందినవారు ఏడు మంది, టీడీపీకి చెందినవారు ఆరుగురు ఉన్నారు. వైసిపి వారు ఎన్నిక జరపమని పట్టుపడడంతో టిడిపి వారు ఎలాగైనా ఓడిపోతామని తెలిసి ఎన్నికకు సహకరించలేదు. తెలుగుదేశం వైసిపి వారు ఇరువర్గాలు చైర్మన్ పదవికి పోటీ పడడంతో ఈ ఎన్నిక వాయిదా పడింది. పాఠశాల వద్ద ఇరువర్గాల వారు భారీ స్థాయిలో మోహరించడంతో ఘర్షణలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఏ ఎల్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అధికారి విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాల అంకిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంజీవ కుమార్ ఎస్సై కొండారెడ్డి మరియు సిబ్బంది ఎలాంటి గొడవలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గొడవలకు దిగితే వదిలేది లేదు

**ఇన్స్పెక్టర్ శివశంకరయ్య,**



చాపాడు మేజర్ న్యూస్ : మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన ఖాదర్ పల్లి, చిన్న గుండ్లూరు, చిన్న వరదరాజులపాలెం మరియు నక్కల దిన్నె గ్రామాలలో సిఐ శివశంకరయ్య ,ఎస్ఐ చిన్న పెద్దయ్య , మరియు సబ్ డివిజనల్ స్పెషల్ పార్టీ కానిస్టేబుల్స్ అందరూ కలిసి ఫుట్ పెట్రోలింగ్ చేసి ప్రజలతో మాట్లాడి ఎటువంటి గొడవలకు దిగవద్దని ఏమైనా సమస్యలు వుంటే పోలీసు వారికి తెలియజేయాలన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

### సి.ఐ పురుషోత్తం రాజు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లలో విద్యార్థుల కు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెన్నూరు సి.ఐ పురుషోత్తం రాజు విద్యార్థుల కు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ పురుషోత్తం రాజు సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ – 100, రహదారి భద్రత, గుడ్ టచ్ %d% బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.ఐ పురుషోత్తం రాజు తెలియజేశారు.

## 17 మద్యం బాటిళ్లు స్వాధీనం



రాజుపాలెం,మేజర్ న్యూస్: మండల పరిధిలోని అర్కట వేముల గ్రామానికి చెందిన ఓబులపతి నరసింహులు అనే వ్యక్తి వద్ద నుండి శనివారం 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు రాజుపాలెం ఎస్ ఐ కె. వెంకటరమణ తెలిపారు. అక్రమంగా నరసింహులు మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం తెలుసుకొని అతను వద్దనున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగింది అన్నారు.

## యూనివర్సల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని యూనివర్సల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి శనివారం పాఠశాల వద్ద పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి అనుమతి లేకుండా నర్సరీ నుంచి పదో తరగతి వరకు యూనివర్సల్ అనే పాఠశాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం పీడిస్తూ నడుపుతున్నటువంటి యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా రికగ్నిషన్ తొమ్మిదో తరగతి వరకు వేరే పాఠశాల పేరుతో ఉంది అదే పేరుతో అదే గుర్తింపును యూనివర్సల్ పేరుతో మార్చి ఫీజుల దోపిడీ జరుగుతోంది. అదేవిధంగా యూనివర్సల్ అనే పేరుతో ప్రచారం చేస్తూ, స్కూల్ వ్యాన్ మీద కూడా అదే పేరుతో ప్రచారం చేసుకుంటున్నటువంటి యూనివర్సల్ పాఠశా లపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు చారి, మండల ఉపాధ్యక్షులు వంశీ, మండల నాయకులు మధు, సంజయ్, నరసింహ, వినయ్, పండు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పందగా వ్యక్తి మృతి



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెద్దలేబాక గ్రామం అరుంధతి వాడకు చెందిన చిన్న గురువిగాండ్ల మునికుమార్ 24 అనే వ్యక్తి అనుమానస్పదగా మృతి చెందాడు, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న ముని కుమార్ టక్కర్ కి వెళ్లి శనివారం తెల్లవారిజామున ఇంటికి వచ్చి గుండెల్లో నొప్పిస్తుందని తెల పడంతో కమలాపురం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు, చికిత్స చేస్తుండగా నోట్లో బురుగు రావడంతో వారు భయపడి తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మునికుమార్ మరణించినట్లు డాక్టర్లు తెలిపారు, ఈ విషయంపై అనుమానం రావడంతో తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు మృతుడి బాడీని పోస్టుమార్టం నిమిత్తము కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపిన పోలీసులు..

## ఎస్సీ జన సంఘం నూతన కమిటీ

ప్రొద్దుటూరు రూరల్, మేజర్‌న్యూస్ ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిరాజు ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్&బి గెస్ట్ హౌస్ లో శనివారం మధ్యాహ్నం నూతన కమిటీ ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీలో కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దముడియం చెందిన పుల్లన్న . కడప జిల్లా అధ్యక్షుడిగా ప్రొద్దుటూరు శ్రీనివాస్ నగర్ కు చెందిన కిట్టా ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిరాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

## వైద్య సిబ్బందికి రక్షణ భాధ్యత ప్రభుత్వానిదే



వల్లూరు మేజర్‌న్యూస్: కొల్‌కత్తాలో జరిగిన ట్రైనీ పి.జి. డాక్టర్ లైంగికంగా, సామూహికంగా డాక్టర్‌ను లైగింగా సామూహిక హత్యాచార ఘటనపై స్థానిక మైదుకూరు హాస్పిటల్ నుంచి డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది ర్యాలీగా స్థానిక ఎంపిడివో కార్యాలయం వరకు నిర్వహించారు. కకోల్కత్తాలో వైద్యురాలపై రేప్ అండ్ మర్డర్ జరగడంతో దేశమంతా నిరసన తెలపడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పరంజ్యోతి, శివ నాయక్, గాయత్రి, స్టాఫ్‌నర్సులు ప్రమీల, సుధారాణి, సుభద్ర, దీవెనమ్మ, పారామెడికల్ సిబ్బంది, ఆనంద్ రెడ్డి, కవిత, భాష, ప్రసాద్, సుబ్రమణ్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి..

కడప మేజర్‌న్యూస్ : ఆరంభం నుంచే అంతులేని వినోదం అందించడమే లక్ష్యంగా రియాలిటీ షోలు, సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోన్న ఛానల్ జీ తెలుగు. ప్రేక్షకులకు మరింత వినోదం అందించేందుకు నేరుగా తమ అభిమాన బుల్లితెర నటీనటులను కలిసే అవకాశం అందిస్తూ ఆదోనిలో ఆగస్టు 10 శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించింది. శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్టు 18, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుంది. అంతేకాదు! వారం వారం సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైంది. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో మాత్రమే! జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ వేదికపై నటీనటులంతా రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వినోదాన్ని రెట్టింపు చేసేందుకుద్వేగభరిత అనుభూతిని ఇస్తుంది. మరి మీరూ ఈ వీకెండ్ ధమాకా డబుల్ వినోదాన్ని మిస్సవకుండా ఉండాలంటే మీ అభిమాన తారలు సందడి చేసిన 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్‌తోపాటు, హృదయాన్ని హత్తుకునే కథతో సాగే ప్రేమలు సినిమాని తప్పక చూడండి..

## అక్రమ ఇసుక దారుల అరెస్ట్



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: రామాంజనేయపురం సమీపంలో గల పెన్నానది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నటువంటి ఐదుగురు వ్యక్తులను గురువారం సీఐ నరేష్ బాబు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని నుండి ఒక జెసిబి, ఒక లారీ సాధన పరుచుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నేరమని ఇసుక అక్రమ రవాణా చేసిన ఎడల చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు.

## గొడవలకు దిగితే వదిలేది లేదు

### ఇన్స్పెక్టర్ శివశంకరయ్య,



చాపాడు మేజర్ న్యూస్ : మడలంలోని సమస్యాత్మక గ్రామాలైన ఖాదర్ పల్లి, చిన్న గుండ్లూరు, చిన్న వరదరాజులపాలెం మరియు నక్కల ద్దిన్నె గ్రామాలలో సిఐ శివశంకరయ్య ,ఎస్ఐ చిన్న పెద్దయ్య , మరియు సబ్ డివిజనల్ స్పెషల్ పార్టీ కానిస్టేబుల్స్ అందరూ కలిసి ఫూట్ పెట్రోలింగ్ చేసి ప్రజలతో మాట్లాడి ఎటువంటి గొడవలకు దిగవద్దని ఏమైనా సమస్యలు వుంటే పోలీసు వారికి తెలియజేయాలన్నారు.

## అల్లరి మూకలపై కేసు నమోదు : ఎస్సై చిరంజీవి



కలసపాడు.మేజర్ న్యూస్ : మండలంలోని మహానంది పల్లె గ్రామానికి చెందిన బైరెడ్డి సావిత్రి,అను మహిళా మామిళ్లపల్లె లో తమ బంధువుల పెళ్లికి వెళుతుండగా కారు ఆపి అసభ్య కరంగా దూషించారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలసపాడు మరియు తెల్లపాడు గ్రామానికి చెందిన రాఘవ, సుధాకర్, భరత్. రంతుల్లా అను వారి పైన కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధిత మహిళ కోరినారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన తెల్లపాడు గ్రామానికి చెందిన రాఘవ,సుధాకర్ ,భరత్, రంతుల్లా , అను వారి పైన కేసు నమోదు చేశామని కలసపాడు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# వ్యవసాయ అధికారులకు శిక్షణా శిబిరం



బద్వేల్ రూరల్, మేజర్ న్యూస్: బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయం లో శనివారం సిద్దవటం డివిజన్ పరిధిలోని బద్వేల్, గోపవరం, సిద్దవటం, అట్లూరు మండలాల మండల వ్యవసాయ అధికారులుమరియు రైతు సేవా కేంద్ర సహాయకులు తో శిక్షణ తో కూడిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం నాగరాజు,సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ మాట్లాడుతు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబిచేలా చూడాలి.వ్యవసాయం లో వినూత్న పద్దతులు పాటించాలి.క్రాప్ మోడల్ అభివృద్ధి చేయాలి.ప్రతి వారం రైతు సేవ కేంద్రం వారీగా నమోదయిన వర్ష పాతం,పంటల వారీగా సాగైన విస్తీర్ణం నివేదికలు ఖచ్చితత్వం తో సమర్పించాలి.పంటల రకాలు, పురుగు తెగుళ్ళ ఉధృతి వంటి అంశాలపై అవగాహన అవసరం. రైతులకు సస్యరక్షణ చర్యలు సూచించడం లో జాగ్రత్త అవసరం. రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని గణనీయంగా తగ్గించి,సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి. ఉద్యాన పంటల సాగు - ప్రభుత్వ ప్రోత్సాహకాలు పై వివరించి లక్ష్యాల మేరకు ఉద్యాన పంటల సాగు కు రైతులను గుర్తించాలని చెప్పారు. ఉపాధి హామీలో పండ్ల తోటల పెంపకానికి 100 శాతం సబ్సిడీ ఉంది. ప్రతి మండలానికి 200 ( ఒక్కొక్కటి 2 కిలోలు) పొద్దుతిరుగుడు హైబ్రీడ్స్(ఎన్ ఎస్ ఎఫ్ హెచ్-1012) మినికిట్స్ మంజూరు చేయడం జరిగింది. వెంటనే అర్హులైన రైతులకు నిబంధనల మేరకు పంపిణీ చేయాలి. కౌలు రైతులకు అర్హత పత్రాలు మంజూరు చేయాలి రెవెన్యూ గ్రామాలు వారీగా , సర్వే నంబర్ ,సబ్ డివిజన్ వారీగా బీడు భూములు గుర్తించి , కారణాలు విశ్లేషించి సదరు భూముల సాగుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విలేజ్ మ్యాప్స్ తయారు చేసుకొని ప్రొఫైల్ తయరు చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారులు చంద్రమోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి,రామకృష్ణయ్య 33 రైతు సేవా కేంద్ర ముల సహాయకులు , కార్యాలయ సిబ్బంది గై బువల్లి, చంద్రకళ పాల్గొన్నారు.

# వైద్యులకు రక్షణ కల్పించండి

## డాక్టర్ పనింద్ర ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిరసన



వల్లూరు మేజర్ న్యూస్ : ప్రాణాలు కాపాడే వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పనింద్ర అన్నారు, కోల్కత్తాలో వైద్యురాలపై రేప్ అండ్ మర్డర్ జరగడంతో దేశమంతా నిరసన ర్యాలీలతో సంఘీభావం తెలపడంతో అందులో భాగంగా వల్లూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఫణీంద్ర ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి శనివారం హాస్పిటల్ నుంచి గాంధీ సెంటర్లోని గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్ ఫణీంద్ర మాట్లాడుతూ ప్రాణం విలువైనది అటువంటి ప్రాణాలు కాపాడేది వైద్యులు, కానీ వైద్యులకు రక్షణ లేనందువలన వైద్యులపై ఇలాంటి అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు, రక్షణ లేకుండా డ్యూటీ చేయడం చాలా ప్రమాదకరంగా ఉందని, వైద్యులకు, ముఖ్యంగా మహిళా డాక్టర్లకు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని భద్రతను పెంచాలని కోరారు, అలాగే డాక్టర్ ను రేప్ అండ్ మర్డర్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వేణుగోపాల్, సూపర్వైజర్ సుధాకర్, మమత, స్టాఫ్ నర్స్ లు, అనిత, సునీల్, 108 సిబ్బంది, ఆశా వర్కర్లు, అయ్యవారమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల సహకారంతో దొంగతనాల నివారణ పై ప్రత్యేక దృష్టి

## పట్టణ ప్రజలు ఎల్ ఎం హెచ్ ఎస్ సద్వినియోగం చేసుకోండి

## డి.ఎస్.పి మురళి నాయక్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సహకారంతో దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని వాటిలో భాగంగా ప్రజలు ఎవరైనా రెండు మూడు రోజులు ఇంటికి తాళాలు వేసి వేరే ఊరికి వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్లో చెప్పి వెళితే వారి ఇంటికి ఎల్ హెచ్ ఎం ఎస్ కెమెరా సిస్టంబిగించడం అమర్చడం జరుగుతుందని డిఎస్పి మురళి నాయక్ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఇంటి నుండి బంధువుల ఊర్లకు గాని, ఎక్కడైనా వెళ్లేటప్పుడు నాలుగు ఐదు రోజులు తాళాలు వేసి వెళ్ళేటప్పుడు పోలీస్ స్టేషన్లో సమారసారం ఇవ్వాలన్నారు. ఎల్ హెచ్ ఎం ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటికే పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని వాటి నివారించేందుకే ఎల్ హెచ్ ఎం ఎస్ బిగించడం జరుగుతుందన్నారు. తిరిగి మీరు ఊరు నుండి ఇంటికి వస్తానే పోలీస్ స్టేషన్లో చెప్పాలన్నారు. ఒకరోజు రెండు రోజులు వెళుతూ ఉంటే రక్షక్ మొబైల్ ను , బీట్ పోలీసులను మీ ఇంటి వద్ద గంటకొకసారి పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణములో బార్ల వద్ద, బ్రాందీ షాపుల వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మందుబాబులు మందు ఎక్కడంటే అక్కడ సేవిస్తూ బాటిల్లు ,వాటర్ ప్యాకెట్లు పారేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించి రోడ్లపై తిరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలు సహకరిస్తే దొంగలను తొందరగా పట్టుకునేందుకు వీలు ఉంటుందన్నారు. తొందరలో పట్టణంలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి గణపతి మాలిక పురోత్తమ దేవి దేవస్థానంలో ప్రత్యేక పూజలు..



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి గణపతి మాలిక పురోత్తమ దేవి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఆలయ అభివృద్ధి కమిటీ ఇచ్చిన వివరాల మేరకు స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సరము, శ్రావణమాసం శుద్ధ పౌర్ణమి, రాఖీ పౌర్ణమి సందర్భంగా 19,08,2014 సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఉదయం 7 గంటలకు గణపతి పూజ, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామి వారికి అభిషేకము జరుగును అన్నారు, అనంతరం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఊరేగింపు ఉంటుందని తెలిపారు, వచ్చిన భక్తులందరికీ ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు, ఆలయంలో ప్రతి పౌర్ణమికి దాతల సహకారంతో అన్నప్రసాదాలు భక్తులకు అందించడం జరుగుతుందన్నారు..



# దశరథ మహారాజు స్వామి ఆలయంలో అన్నదానం





చక్రాయపేట మేజర్ న్యూస్ : శ్రావణమాసంలో ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు అన్నదానం కడప జిల్లా చక్రాయపేట మండలం రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు దేవరగుట్టపల్లి నాగులగుట్టపల్లి మధ్యలోత్రేత యుగంలో వెలసిన భగవంతుడైన శ్రీరామచంద్రుని తల్లిదండ్రులు కౌసల్య సుమిత్ర కైకేయి శ్రీ దశరథ మహారాజు దేవస్థానం నందు శ్రావణమాసంలో అన్నదానం చేసిన వారికి సిరిసంపదలు కలుగుతాయని పెద్దలు తెలిపారు గండి పోయే భక్తులందరూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి శనివారం అన్నదానం జరుగుతుంది ఈ కార్యక్రమానికి స్వామివారి అన్న ప్రసాదం దాత దాసరి రామకృష్ణ కుమారుడు ఫణీంద్ర వారి కుటుంబ సభ్యులు సురభి ఉప సర్పంచ్ దాసరి ఆంజనేయులు దాసరి శ్రీకర్ మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య ఆలయ ధర్మకర్త సోమ రామసుబ్బయ్య సోము చిన్న సిద్దయ్య సోము పెద్ద సిద్దయ్య మరియు భక్తులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమాలని దశరథ మహా రాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నవి